నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

వరంగల్

ఆదివారం ఫిబ్రవరి 02, 2025 www.navatelangana.com

'విభజన'ను పట్టించుకోని కేంద్రం



కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో విభజన చట్టాన్ని పట్టించుకోలేదు. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాకు మొండి చేయి చూపింది. వరంగల్ మహానగర అభివృద్ధికి అమృత్, హృదయ్ లాంటి పథకాలకు సరైన నిధులను కేటాయించలేదు. గత ఏడాది మెగా టెక్స్‌టైల్స్ పార్క్‌ను పీఎం మిత్ర కింద ఎంపిక చేసినా, గత ఏడాది గాని, ఈఏడాది బడ్జెట్‌లో గాని నిధులు కేటాయించకపోవడం గమనార్హం. ఉత్తర, దక్షిణ భారత దేశాన్ని కలిపే కాజీపేట రైల్వే అభివృద్ధిని పట్టించుకోలేదు. మామునూర్ ఏయిర్‌పోర్ట్‌కు నిధులు కేటాయించలేదు. రాష్ట్రంలో ఇద్దరు బిజెపికి చెందిన మంత్రులున్నా నిధులను తీసుకురావడంలో ఘోరంగా విఫలమయ్యారు.

జి.ప్రభాకర్‌రెడ్డి, సీపీఐ(ఎం) హన్మకొండ జిల్లా కార్యదర్శి


ప్రణాళిక బద్ధంగా లేని కేంద్ర బడ్జెట్



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025 26 బడ్జెట్ పన్నులు పేదలపై, లాభాలు కార్పోరేట్ శక్తులకు పంచే విధంగా ఉంది. నిత్యవసర వస్తువుల ధరలు నియంత్రించడానికి చర్యలు లేవు. నిరుద్యోగం, పేదరికం, నిర్మూలనకు సరైన ప్రతిపాదనలు లేవు. రైతులు ఉపాధికూలీలను ఆదుకోవడానికి ఈ బడ్జెట్లో సరియైన ప్రణాళిక లేదు. సంఘటిత, అసంఘటితరంగ కార్మికులు, ఉద్యోగులకు భద్రత లేదు. దళిత, గిరిజనులు, మహిళల అభివద్ధికి సరైన కేటాయింపులు లేవు. అసమానతలు పెంచే బడ్జెట్‌గా ఈ బడ్జెట్ ఉంది. ఈ ప్రజా వ్యతిరేక బడ్జెట్‌పై పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయాలి.

మోకు కనకారెడ్డి, సీపీఐ(ఎం) జనగామ జిల్లా కార్యదర్శి

కార్పొరేట్లకు అనుకూలంగా కేంద్ర బడ్జెట్..



తెలంగాణ ఊసే లేదని, కార్పొరేట్లకు అనుకూల బడ్జెట్ ఉందని స్పష్టంగా కనబడుతుంది. భూపాలపల్లి జిల్లా ప్రజల చిరకాల వాంఛ అయిన రైల్వే మార్గానికి నిధులు ఇచ్చే మంజూరు చేయకుండా జిల్లా ప్రజలను మోసం చేసింది. సామాన్య ప్రజలకు నేరుగా లబ్ది కల్పించేందుకు ఎలాంటి ప్రసంగమూ, పథకం లేవు. దేశ ప్రజల (కార్పొరేట్లు) బడ్జెట్ అని ప్రధాని మోడీ గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉంది. రాష్ట్రంలో ఇద్దరు బీజేపీ మంత్రులు, 8మంది పార్లమెంట్ సభ్యులు వున్నప్పటికీ రాష్ట్రానికి రావాల్సిన నిధులను రాబట్టలేకపోయారు.రాష్ట్ర విభజన హామీలు గాలికొదిలేశారు. బడ్జెట్‌లో దళితులకు 16శాతం కేటాయించాల్సి వుండగా, 5శాతం నిధులు మాత్రమే కేటాయించారు. గిరిజనులకు 7శాతం నిధులు కేటాయింపునకు బదులు 2శాతం కేటాయించారు. విద్య, వైద్య రంగాలకు చాలా స్వల్పంగా కేటాయింపులు 3శాతానికి లోపే కేటాయింపులు వున్నాయి. వలసలను, ఆత్మహత్యలను నిరోధించేలా బడ్జెట్ రూపొందించాలి.

బందు సాయిలు, సీపీఐ(ఎం) భూపాలపల్లి జిల్లా కార్యదర్శి

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణాకు తీవ్ర అన్యాయం



పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన బడ్జెట్లో తెలంగాణా రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగింది.బీహార్ ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసమే కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టినట్లు ఉంది. తెలుగు మహిళ అయిన నిర్మలా సీతరామన్ కేంద్రంలో వరుసగా 8వ సారి బడ్జెట్ ప్రవేశ పెట్టిందని, తెలుగు వారి కోడలు అయి ఉండి కూడా నిర్మలమ్మ తెలంగాణపై ప్రేమ చూపలేదు. తెలంగాణకు ఎన్నికల సమయంలో ప్రధాని, బీజేపీ నాయకులు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి. రైల్వే ప్రాజెక్టులు, విభజన హామీలు, పాలమూరు రంగారెడ్డి నీటి పారుదల ప్రాజెక్టు జాతీయ హోదా, బయ్యారం కోచ్ ఫ్యాక్టరీ, ఐఐఎం లాంటి అనేక ప్రాజెక్టులు పెండింగ్లో ఉన్నాయి.కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ఉన్నదని బీజేపీ వివక్ష చూపడం సరికాదు.

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

బిజెపికి సీట్లే ముఖ్యం..



రాష్ట్రంలో ఎంపీ సీట్లను గెలుచుకున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిధులు కేటాయించకుండా తెలంగాణకు మరోమారు అన్యాయం చేసింది. రాష్ట్రానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించలేదు. బీహార్ రాష్ట్రంలో ఎన్నికలున్నాయని, ఆ రాష్ట్రానికి భారీగా నిధులు కేటాయించారు. తెలంగాణ రాష్ట్రానికి ఐఐఎం, ఐటిటి, సైనిక్ పాఠశాల, కేంద్ర విద్యాసంస్థలు రావాల్సి వుండగా, బడ్జెట్‌లో వాటి ఊసే లేదు. ములుగులోని గిరిజన యూనివర్సిటీకి అరకొర నిధులు కేటాయించి సవతి తల్లి వైఖరిని చూపారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ మాటే లేదు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరి ప్రస్తావన లేదు. మణుగూరు-రామగుండం రైల్వే లైన్‌ను పట్టించుకోలేదు.

తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి

ఉద్యోగులకు కొంత ఊరట



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉద్యోగులకు కొంత ఊరట కలిగించేలా ఉంది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో వార్షిక ఆదాయం 12 లక్షల లోపు ఉన్నవారికి ప్రభుత్వం ప్రకటించిన 75000 రిబేట్‌తో కలుపుకొని మొత్తంగా పన్నెండు లక్షల 75వేల వరకు టాక్స్ మినహాయింపు ఇవ్వడం సంతోషకరం. పాత విధానంలో కూడా కొన్ని మార్పులు చేస్తే బాగుండేది. ఇప్పుడు కొత్తగా విధానానికి పొదుపుకు సంబంధించిన సెక్షన్ 80సికి సంబంధించిన 1,50,000 గృహ రుణాల అసలు ,వడ్డీ మిగతా పొదుపు పథకాలకు మినహాయింపు ఇస్తే బాగుండేది. వాటికి కూడా మినహాయింపు ఇస్తే 12 లక్షల పైబడిన ఆదాయం ఉన్నవారికి కూడా మేలు జరుగుతుంది. మొత్తంగా ఈసారి బడ్జెట్లో చిరు ఉద్యోగులకు ,మధ్యతరగతి వారికి కొంత మేలు జరుగుతుంది.

పెండెం రాజు (యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి)

పేదలకు, కార్మికులకు వ్యతిరేకం



కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదలకు, కార్మికులకు వ్యతిరేకంగా, సంపన్నులకు అనుకూలంగా ఉంది. దేశ సంపాదన కార్పోరేట్ శక్తులకు దోచిపెట్టే విధంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలసీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉంది. ధరలను అదుపు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారు. ఉపాధి హామీ పథకానికి మొండి చేయి చూపారు. కార్మికుల హక్కులను కాలరాసే విధంగా బడ్జెట్ ఉంది. ఈబడ్జెట్‌లో వరంగల్ నగరానికి, తెలంగాణ రాష్ట్రానికి మొండి చేయి చూపారు.

ముక్కెర రామస్వామి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి

విద్యారంగానికి బడ్జెట్ తగ్గింపు..



కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో విద్యారంగానికి గత ఏడాది కంటే నిధులను తగ్గించింది. గత ఏడాది కంటే 0.03 శాతం బడ్జెట్ ఈసారి తగ్గించారు. గత పదేళ్లలో 3.16 నుండి 2.53 శాతానికి నిధులలు తగ్గిస్తూ విద్యారంగంలో ప్రైవేటు సంస్థలకు ప్రాధాన్యత పెంచుతున్నారు. దీంతో బలహీన వర్గాలకు మెరుగైన విద్య అందదు. బడ్జెట్‌లో కనీసం 6 శాతం బడ్జెట్‌ను విద్యకు కేటాయించాల్సి వుండగా కేవలం 2.53 శాతం మాత్రమే కేటాయించడం శోచనీయం.

కదారి భోగేశ్వర్, రాష్ట్ర మాజీ కార్యదర్శి, టీపీటీఎఫ్

ఢిల్లీ, బీహార్ రాష్ట్రాల కోసం బడ్జెట్ పెట్టినట్లు ఉంది

సింగారపు బాబు, సీఐటీయూ కోశాధికారి



నవతెలంగాణ-వరంగల్

2025- 26 బడ్జెట్ ఢిల్లీ బీహార్ రాష్ట్రాల కోసం బడ్జెట్ పెట్టినట్లు ఉంది. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో వరాలు ప్రకటించి ఎన్నికలు లేని రాష్ట్రాల పట్ల వివక్ష చూపడం సరికాదు. బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి చోటు లేదా తెలంగాణ ప్రాంతం ప్రయోజనాలకు విలువ లేదా అని విమర్శించారు. ఇది కేంద్ర బడ్జెట్ లా లేదు కేవలం మూడు నాలుగు రాష్ట్రాల బడ్జెట్‌లాగా ఉందన్నారు. తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు. 8 మంది ఎంపీలు ఉండి తెలంగాణ రాష్ట్రానికి ఏం సాధించినట్లు అని విమర్శించారు. బడ్జెట్ ద్వారా మరోసారి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిరూపించింది కేంద్ర జీడిపికి 5.1 శాతం కాంట్రిబ్యూట్ చేస్తున్న తెలంగాణ మరోసారి మోసపోయిందని, ఏపీ పునర్విభజన చట్ట ప్రకారం ట్రైబల్ యూనివర్సిటీకి ఇవ్వాల్సిన నిధులు కూడా ఇవ్వకపోవడం బాధాకరం. తెలంగాణకు నిధులు కేటాయించకపోవడం దారుణమని, రాష్ట్ర ప్రయో జనాల కోసం బిజెపి చేసిందేమీ లేదని కేంద్ర బడ్జెట్ ద్వారా నిధులు రాబట్టుకోవడంలో బీజేపీ ఎంపీలు విఫలమయ్యారని, బిజెపి పార్టీ తీరు వల్ల తెలంగాణకు తీరని అన్యాయం జరిగింది.

ఉమ్మడి వరంగల్‌కు మోడీ మొండిచేయి

ప్రస్తావన లేని మామునూరు ఏయిర్‌పోర్ట్

విభజన చట్టానికి తూట్లు..

నవతెలంగాణ-వరంగల్‌ప్రాంతీయప్రతినిధి

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లాకు నిధులు దక్కలేదు. రాష్ట్రంలో 8 మంది బిజెపి ఎంపీలున్నా నిధులను రాబట్టుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారు. ఆదాయపన్ను విషయంలో రూ.12 లక్షల ఆదాయం లోపున్న ఉద్యోగులకు కొంత ఊరట పొందినట్లు ఉద్యోగ వర్గాల్లో ప్రచారం జరుగుతున్నా, శ్లాబ్‌లను విశ్లేషిస్తే వాస్తవం తెలిసే అవకాశముంది. ప్రతి జిల్లాకేంద్రంలో కేన్సర్ ఆసుపత్రులను ఏర్పాటు చేయనున్నట్లు బడ్జెట్‌లో ప్రకటించారు. పార్లమెంట్ ఎన్నికలకు ముందు మామునూరు సమీపంలోనే బిజెపి నిర్వహించిన ప్రచార సభలో ప్రధాని మోడీ పాల్గొన్నారు. అయినా బడ్జెట్‌లో మామునూరు ఏయిర్‌పోర్ట్‌కు నిధులు ఇవ్వకపోవడం గమనార్హం. విద్యారంగానికి బడ్జెట్‌లో నిధులు తగ్గించారని ఉపాధ్యాయ సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. వరంగల్‌లో మెగా టెక్స్‌టైల్స్ పార్క్‌ను గత ఏడాది పీఎం మిత్ర పథకానికి ఎంపిక చేశారు. ఈబడ్జెట్‌లో మాత్రం నిధులు కేటాయించకపోవడం గమనార్హం. రైల్వే కోచ్ ఫ్యాక్టరీపై గతంలో పలు ప్రకటనలు చేసినా, నిధుల కేటాయింపుపై స్పష్టత నివ్వలేదు. కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటును ప్రస్తావించలేదు. పలు నూతన రైల్వే లైన్‌లు ఉమ్మడి వరంగల్ జిల్లాలో అవసరమున్న వాటిని ఏ మేరకు బడ్జెట్‌లో పొందుపరిచారో తేలాల్సి వుంది. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలకు 'భారత్ నెట్ ప్రాజెక్టు'తో బ్రాడ్‌బ్యాండ్ సేవలందించనున్నట్లు ప్రకటించారు.

విభజన చట్టానికి తూట్లు..

తెలంగాణ ఏర్పాటులో భాగంగా ఏర్పాటు చేసిన విభజన చట్టంలో తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన హామీలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తూట్లు పొడుస్తుంది. విభజన చట్టంలో భాగంగా అమలు చేయాల్సిన హామీలను నేటికీ అమలు చేయకపోవడం గమనార్హం. 'ఉడాన్' పథకానికి ప్రాధాన్యతనిస్తున్నట్లు ప్రకటించిన మామునూరు విమానాశ్రయానికి నిధులు కేటాయిస్తున్నట్లు ఎక్కడా ప్రకటించకపోవడం గమనార్హం. ములుగులో గిరిజన కేంద్రీయ విశ్వవిద్యాలయానికి నిధులను కేటాయించలేదు.



పీఎం మిత్ర సంగతేంది..

వరంగల్ జిల్లాలోని మెగా టెక్స్‌టైల్స్ పార్క్‌ను గత ఏడాది పీఎం మిత్ర పథకానికి ఎంపిక చేశారు. ఈబడ్జెట్‌లో పీఎం మిత్ర పథకం ఊసే లేకపోవడం గమనార్హం. గత ఏడాది గాని, ఈ ఏడాది బడ్జెట్‌లో గాని పీఎం మిత్ర కింద వరంగల్ మెగా టెక్స్‌టైల్స్ పార్క్‌కు చిల్లి గవ్వ కేటాయించలేదు.

రైల్వే ప్రాజెక్టుల మాటేమిటీ..?

కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటుపై బడ్జెట్‌లో స్పష్టత కరువైంది. మణుగూరు-రామగుండం రైల్వే లైన్ నిర్మాణానికి నిధుల కేటాయింపు ఎంత ? అనేది తేలాల్సి వుంది. రెండురోజుల్లో రైల్వేకు కేటాయించిన నిధుల సంగతి తేలే అవకాశముంది. కాజీపేట రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌కు బడ్జెట్‌లో నిధులు ఎంత కేటాయించారో తేలాల్సి వుంది. ఇదిలావుంటే బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ప్రస్తావనే లేదు. కాజీపేట-బల్లార్ష, కాజీపేట-విజయవాడల మధ్య థర్డ్ రైల్వేలైన్‌ల నిర్మాణానికి నిధుల కేటాయింపుపై స్పష్టత రావాల్సి వుంది. దక్షిణ మధ్య రైల్వే జీఎం కేటాయింపులపై త్వరలోనే ప్రకటన చేస్తారని రైల్వే వర్గాలు చెబుతున్నాయి.

బీమా రంగంలో వంద శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు

బీమా రంగంలో ఇప్పటికే 74 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులుండగా, ఈబడ్జెట్‌లో 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు పెంచారు. దీంతో బీమా రంగం పూర్తిస్థాయిలో ప్రైవేటీకరణ జరుగనుంది. ప్రభుత్వ రంగంలో వున్న బీమా కంపెనీలను ప్రైవేటీకరించడానికే కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందని ఐసీఈయూ తీవ్రంగా విమర్శించింది.

తగ్గనున్న ధరలు..

స్మార్ట్ ఫోన్‌లు, ఎల్ఇడి, ఎసిడి టీవీల ధరలు తగ్గనున్నాయి. వీటిలో ఉపయోగించే ఓపెన్ సెల్, ఇతర పరికరాలపై బేసిక్ కస్టమ్ డ్యూటీని 5 శాతం తగ్గించడంతో వీటి ధరలు తగ్గనున్నాయి. తోలు ఉత్పత్తుల ధరలు కూడా తగ్గనున్నాయి. 5 శాతం పన్ను తగ్గించడం వల్ల ఈఉత్పత్తుల ధరలు తగ్గుతాయని బడ్జెట్‌లో ప్రస్తావించారు. ఎలక్ట్రిక్ వాహనాల ధరలు సైతం తగ్గనున్నాయి.

గృహోపయోగ సిలిండర్ ధర అంతే..

గృహోపయోగ సిలిండర్ ధరలను తగ్గించని కేంద్ర ప్రభుత్వం, వాణిజ్య సిలిండర్ ధరను రూ.7లు తగ్గించింది. గృహోపయోగ సిలిండర్ ధరలను మాత్రం తగ్గించకపోవడం గమనార్హం.

కాంగ్రెస్ ఎమ్మెల్యేల రహస్య భేటీలో మనవాళ్లు


చర్చనీయాంశంగా మారిన భేటీ

సీఎం వెంటే 'నాయిని'

నవతెలంగాణ-వరంగల్‌ప్రాంతీయప్రతినిధి:

జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి నాయకత్వంలో జరిగిన కాంగ్రెస్ ఎమ్మెల్యేల భేటీలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలు పాల్గొన్నట్లు ప్రచారం జరుగుతుంది. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్‌లున్నారని ప్రచారం జరుగుతుంది. 'నాయిని' మాత్రం సీఎం రేవంత్‌రెడ్డితోనే వున్నట్లు సమాచారం. కాంగ్రెస్ ఎమ్మెల్యేల భేటీలో 'నాయిని' కూడా పాల్గొన్నట్లు ప్రచారం జరుగుతుంది. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, ప్రజాసంబంధాల శాఖా మంత్రిగా ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా వ్యవహరిస్తున్న పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వ్యవహారశైలిపైనే ఈఎమ్మెల్యేలు చర్చించుకున్నట్లు తెలుస్తుంది. నియోజకవర్గాలకు సంబంధించిన పనుల విషయంలో మంత్రి 'పొంగులేటి' వ్యవహ రిస్తున్న తీరుపై ఎమ్మెల్యేలు తీవ్ర అసంతృప్తితో వున్నారు. నియోజకవర్గాల్లో పనులు చేయకపోతే వచ్చే పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలలో పార్టీని గెలిపించుకోవడం కష్టమవు తుందన్న ఆందోళనలో ఎమ్మెల్యేలున్నారు. మంత్రులు, మంత్రుల వరకే పనులు చేసుకుంటే మాపరిస్థితి ఏమిటీ ? అని ఎమ్మెల్యేలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.





కాంగ్రెస్‌లో 'ద్వయం'..

ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు నర్సంపేటకు చెందిన దొంతి మాధవరెడ్డి, మహబూబాబాద్‌కు చెందిన మురళీనాయక్‌ల మధ్య సత్సంబంధాలున్నాయి. కాంగ్రెస్ రహస్య భేటీలో వీరిద్దరూ పాల్గొనడం ఆసక్తికరంగా మారింది. వీరిద్దరిది గురుశిష్యుల అనుబంధంగా కూడా కాంగ్రెస్‌లో చర్చించు కుంటున్నారు. ఇన్‌ఛార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వ్యవహారశైలిపై వీరిద్దరికి తీవ్ర అసంతృప్తితో వున్నట్లు తెలుస్తుంది. ఈక్రమంలోనే జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి నిర్వహించిన రహస్య భేటీలో వీరిద్దరు ఎమ్మెల్యేలు పాల్గొనడం పార్టీలో చర్చనీయాంశంగా మారింది.

సీఎం వెంటే 'నాయిని'

కాంగ్రెస్ ఎమ్మెల్యేల రహస్య సమావేశానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి హాజరైనట్లు ప్రసార మాధ్యమాల్లో ప్రచారం జరుగుతున్నా, ఈసమావేశం జరుగుతున్న సమయంలో సీఎం రేవంత్‌రెడ్డితోటే 'నాయిని' వుండడం గమనార్హం. దీంతో ఈ ప్రచారం వెనుక ఎవరెవెరున్నారన్న విషయంపై ప్రభుత్వం ఆరాతీస్తున్నట్లు తెలుస్తుంది. ఏదేమైనా ఈ భేటీ కాంగ్రెస్ పార్టీ వర్గాల్లోనే కాక, రాష్ట్రంలో ఆసక్తికరమైన చర్చకు దారితీసింది.

బడా కార్పొరేట్ శక్తులకే కేంద్రం బడ్జెట్ భరోసా

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బడ్జెట్ పత్రాల దహనం

నవతెలంగాణ-నర్సంపేట



కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రజల నడ్డివిరిచి బడా కార్పొరేట్ శక్తులకు భరోసానిచ్చిందని రైతు సంఘం సహాయ కార్యదర్శి మూడు శోభన్, సీఐటీయూ రాష్ట్ర నాయకురాలు కాసు మాధవి అన్నారు. శనివారం పట్టణంలోని వరంగల్ రోడ్డు కూడలిలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బడ్జెట్ దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన 2025-2026 బడ్జెట్ ప్రజలను వంచన చేసి బడా కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే విధంగా ఉందన్నారు. దేశ సమ్మిళిత వృద్ధిని ఏమాత్రం పట్టించుకున్నట్లు లేదన్నారు. ఈ బడ్జెట్ బీజేపీ చెబుతున్న వికసిత్ భారత్ ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో అనే హామీలు ప్రకటించి ఆ తర్వాత రాష్ట్రాల పట్ల వివక్ష చూపడం సరికాదన్నారు. రాజకీయ అవసరాల కోసం బడ్జెట్ ప్రవేశపెట్టారన్నారు. బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి చోటు లేకుండా పోయిందన్నారు. కేంద్ర జీడీపీకి 5.1 శాతం కంట్రిబ్యూట్ చేస్తున్న తెలంగాణ మరో సారి మోసపోయిందన్నారు. ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ట్రైబల్ యూనివర్సిటీకి ఇవ్వాల్సిన నిధులు కూడా ఇవ్వలేపోవడం బాధకరమన్నారు. ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా ప్రయోజనం లేకుండా పోయిందని విమర్శించారు. బీజేపీ ఎంపీలు 8 మంది ఉన్నా రాష్ట్రానికి 8 రూపాయలు కూడా సాధించిన దాఖాలు లేవన్నారు. బీజేపీ వైఫల్యం చెందడాన్ని ప్రజలు గమనించాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి భూక్య సమ్మయ్య, జిల్లా నాయకులు కొరబోయిన కుమారస్వామి, హన్మకొండ శ్రీధర్, పుచ్చకాయల కృష్ణారెడ్డి, బుర్రి ఆంజనేయులు, పిండి రాములు, నర్సింహారెడ్డి, సుధాకర్, ఎండీ.ఫరిదా, వజ్జంతి విజయ, బిట్ర స్వప్న, ఇప్ప సతీష్, సారయ్య, కార్తీక్, అనిల్, విలియం కేరి, నెహ్రు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నాటు సారా అమ్మకాలపై విస్తృత తనిఖీలు.

నవతెలంగాణ-నల్లబెల్లి



మండల కేంద్రంలో నాటు సారా అమ్మకాలపై ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి విస్తృత తనిఖీలు నిర్వహించారు. నర్సంపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల నల్లబెల్లి మండల కేంద్రంలో ఎక్సైంజ్ శాఖ, అర్బన్ టాస్క్‌ఫోర్స్ సిబ్బంది నాటు సారా అమ్మకాలపై విస్తృత తనిఖీలు నిర్వహించి 20 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. నాటు సారా అమ్ముతూ పట్టుబడిన మూడు విజయ, బోళ్ల సమ్మక్క, గొర్రె సాంబలక్ష్మి పై కేసులు నమోదు చేసి నల్లబెల్లి తహసీల్దార్ ముప్పు కృష్ణ వద్దా బైండోవర్ చేశారు. తిరిగి వీరు నాటు సారా అమ్మితే జైలు శిక్ష విధించడం జరుగుతుందని తహసీల్దార్ వారికి హెచ్చరించారు. ఈదాడులలో నర్సంపేట ఎక్సైజ్ సిబ్బంది నరేష్ రెడ్డి, వరంగల్ అర్బన్ టాస్క్ ఫోర్స్ ఎస్సై రమాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

మరోసారి తెలంగాణ ప్రజలను నిరాశపరిచిన బడ్జెట్

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర

నవతెలంగాణ-వరంగల్



పార్లమెంట్‌లో వరుసగా 8వ సారి జాతీయ బడ్జెట్ (కేంద్ర బడ్జెట్)ను ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్‌కు హదయపూర్వక అభినందనలు. ఈఆర్థిక (2025-26) సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వం రూ.50 లక్షల 65వేల కోట్ల భారీ బడ్జెట్‌ను ప్రవేశపెట్టినా ఇందులో తెలంగాణకు ఒక పైసా కూడా ప్రత్యేకంగా కేటాయించకపోవడం తీవ్ర అన్యాయం. ఈబడ్జెట్ తెలంగాణ ప్రజల్ని మరోసారి తీవ్ర నిరాశపరిచింది. అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని బీహార్, ఢిల్లీ రాష్ట్రాలకు వరాల జల్లు కురిపించారు.బీహార్ రాష్ట్రంలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ ఏర్పాటును ప్రకటించి, తెలంగాణలోని వరంగల్ (మామూనూర్) ఎయిర్ పోర్ట్ పునరుద్ధరణ, కొత్తగూడెం, ఆదిలాబాద్‌లలో విమానాశ్రయాలను గ్రీన్ సిగ్నల్ ఇవ్వకపోవడం తీవ్ర అభ్యంతరకరం. వీటి విషయమై పౌర విమానయాన శాఖామంత్రి రాంమోహన్ నాయుడును స్వయంగా కలిసి వినతిపత్రమిచ్చి కోరినమన్నారు. అయినా కూడా ఈవిమానాశ్రయాల ఏర్పాటు గురించి బడ్జెట్‌లో ప్రస్తావించకపోవడం అన్యాయం. పాలమూరు-రంగారెడ్డి సాగునీటి ప్రాజెక్ట్‌కు జాతీయ హోదా నిచ్చి నిధులు కేటాయించాలనే తెలంగాణ ప్రజల న్యాయమైన డిమాండ్‌ను పెడచెవిన పెట్టడం శోచనీయం. బీఆర్ఎస్ కొన్నేళ్లుగా డిమాండ్ చేస్తున్న బయ్యారం ఉక్కు కర్మాగారం, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, మరికొన్ని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలు,సైనిక్ స్కూల్స్, కొత్తగా ఏర్పడిన జిల్లాలలో నవోదయ పాఠశాలల ఏర్పాటు ప్రస్తావనే లేకపోవడం శోచనీయం. ఈబడ్జెట్‌లో రూ.12లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపునిచ్చి మధ్య తరగతి ప్రజలకు ఊరట కల్పించడం సంతోషకరం. నిర్మలమ్మకు తెలంగాణతో సత్సంబంధాలు ఉండి కూడా బడ్జెట్‌లో ఈ విధంగా వివక్ష చూపడం తీవ్ర విచారకరమని తెలిపారు.

వరంగల్ నగరానికి మొండి చేయి

ఎండీ.బషీర్, సీపీఐ(ఎం)కాశిబుగ్గ ఏరియా కార్యదర్శి

నవతెలంగాణ-కాశిబుగ్గ



కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మల సీతారామన్ శనివారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో వరంగల్ నగరానికి మొండి చేయి చూపారు. బడుగు బలహీన వర్గాలకు ఎలాంటి ప్రయోజనం లేదు. బీసీ, మైనారిటీల జనాభాలకు అనుగుణంగా నిధులు కేటాయించలేదు. వరంగల్ నగరంలోని మామునూరు ఎయిర్ పోర్టు, కాకతీయ మెగా టెక్స్‌టైల్ నగరంలోని భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి నిధులు కేటాయించకపోవడం దారుణం.

సంపన్నుల కొమ్ముకాసే విధంగా బడ్జెట్

మహమ్మద్ అయూబ్, పీసీసీ కార్యదర్శి



కేంద్ర ప్రభుత్వం శనివారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ సంపన్నుల కొమ్ముకాసే విధంగా ఉంది. రాష్ట్రం నుండి ఎనిమిది మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులుగా ఉండి రాష్ట్రానికి నిధులు తేవడంలో విఫలమయ్యారు. ఆంధ్రాలోని విశాఖ ఉక్కు నిధులు కేటాయించిన కేంద్ర ప్రభుత్వం తెలంగాణలోని బయ్యారంకు కర్మాగారానికి మొండి చేయి చూపింది. కరోనా సమయంలో దెబ్బతిన్న చిన్న సంస్థలను ఆదుకోలేకపోయారు. మహిళలు నిరుద్యోగుల గురించి ఊసే లేదు. బీహార్ ఎన్నికల కోసమే ఈబడ్జెట్. తెలంగాణ రాష్ట్రానికి ఈబడ్జెట్‌లో తీవ్ర అన్యాయం జరిగింది.

సేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

నవతెలంగాణ-కాశిబుగ్గ



నగరంలోని దేశాయిపేటకు చెందిన సేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం క్రేసన్ ట్రాస్ ఐటి సొల్యూషన్ సహకారంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సేవా వెల్ఫేర్ సొసైటీ నిర్వాహకులు జూపాక రత్న ప్రణయ్, అయిత ఉషాభాస్కర్‌లు మాట్లాడుతూ అత్యవసర సమయాలలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న క్షతగాత్రులకు, గర్భిణీ స్త్రీలకు, రక్తహీనతతో బాధపడుతున్న వారికి తలసేమియా, క్యాన్సర్ తదితర వ్యాధులతో బాధపడుతున్న వారికోసం తమ సంస్థ ఆధ్వర్యంలో 26మంది యువకులు రక్తదానం చేసినట్లు తెలిపారు. అనంతరం రక్తదానం చేసిన యువకులకు ఎంజీఎం బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆశాదేవి ప్రశంసా పత్రాలను అందించి సంస్థ నిర్వాహకులకు యజౌతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో క్రెసన్ ట్రాస్ ఐటీ సొల్యూషన్ నిర్వాహకులు రాము, శివప్రసాద్, అనిల్, రాజు, సందీప్ కళ్యాణ్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది శ్రీధర్, మహేష్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

జీవ వైవిధ్య పరిరక్షణలో చిత్తడినేలల పాత్ర కీలకం

- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

జీవ వైవిధ్య పరిరక్షణలో చిత్తడి నేలల పాత్ర అద్వితీయమైనదని అటవీ,పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ అన్నారు. ఫిబ్రవరి 2న చిత్తడి నేలల (వెట్ ల్యాండ్స్) పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంత్రి కొండా సురేఖ తన భావాలను పంచుకున్నారు. చిత్తడి నేలల పరిరక్షణలో ప్రభుత్వ కృషికి తోడు ప్రజల సహకారం అవసరమన్నారు.

ఈజీఎస్ ఉద్యోగులకు వేతనాలు వెంటనే చెల్లించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కే.లింగయ్య



నవతెలంగాణ-ఐనవోలు

గ్రామీణ ఉపాధి హామీ పథకంలో వివిధ క్యాడర్‌లో పనిచేస్తున్న వారందరికీ జీతాలు వెంటనే చెల్లించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కే.లింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో మండల కమిటీ సభ్యులు కొంకల నారాయణరెడ్డి, మడిగే నాగరాజు, జన్నుపురెడ్డి సుధాకర్ రెడ్డి తో కలిసి ఆయన మాట్లాడుతూ ఎన్నడు లేనివిధంగా గత మూడు నెలలుగా జీతాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం జీతాలు వేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. లక్ష్యాలు పూర్తి చేయాలని ఒత్తిడి చేస్తున్న అధికారులు వేతనాలు చెల్లించడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రశ్నించారు. మూడుమాసాల జీతాలు చెల్లించాలని, పేస్కేలు అమలు చేయాలని డిమాండ్ చేశా రు. లేనిపక్షంలో ఉద్యోగులను సమీకరించి ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

కేయూ రిజిస్ట్రార్‌కు అభినందనలు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కేయూ నూతన రిజిస్ట్రార్‌గా నియమితులైన ప్రొఫెసర్ వి.రామచంద్రంను శనివారం కేయూ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోథ్, డాక్టర్ ఆశీర్వాదం, డాక్టర్ మధుకర్‌రావు, డాక్టర్ సదాశివ, డాక్టర్ సంగీత్‌కుమార్, శశిధర్, డాక్టర్ సుజాత, డాక్టర్ సునీత, డాక్టర్ బ్లెస్సి ప్రియాంక, డాక్టర్ ఎం.లింగయ్య, డాక్టర్ సిహెచ్.శ్రీనివాస్, డాక్టర్ సూర్యనారాయణలు కలిసి అభినందనలు తెలిపారు.

డీజే ఆపరేటర్ గొంతు కోసిన యువకుడు



నవతెలంగాణ-ఎల్కతుర్తి

డీజే పాటలు పెట్టలేదని డీజే ఆపరేటర్ గొంతు కోసిన సంఘటన మండలంలోని బావుపేటలో శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల మేరకు డీజే వద్ద మద్యం సేవించి ఉన్న పున్నం అనిరుద్ డీజేసౌండ్ పెంచాలంటూ అదే గ్రామానికి చెందిన డీజే ఆపరేటర్ ఈరెల్లి మధుకర్ గొంతు కోసి పరారయ్యాడు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు ఎల్ఈడి టీవీ వితరణ



నవతెలంగాణ-దామెర

బెస్ట్ రన్నర్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఎంపీపీఎస్ ఊరుగొండ పాఠశాలకు 55 ఇంచుల ఎల్ఈడి టీవీ, అహుజా కంపెనీ సౌండ్ సిస్టం, 20 బెంచీలను నుబహుకరించారు. ఈకార్య క్రమంలో ఎంఈవో లకావత్ రాజేష్‌కుమార్, బెస్ట్ రన్నర్స్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు రమేష్, శ్రీనివాసులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, హెచ్ఎం రమాదేవి, పాఠశాల చైర్మన్ రమ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తెలుగు బుక్ ఆఫ్ ద రికార్డ్‌లో చోటు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

సాయి మీర కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో సింగర్ చోటు 111మంది మహిళ సింగర్స్ తో 12 గంటల పాటు పాటలు పాడి తెలుగు బుక్ ఆఫ్‌దరికార్డు సొంతం చేసుకున్నట్లు తెలుగు బుక్ ఆఫ్‌ది రికార్డ్ వ్యవస్థాపకులు టీవీ అశోక్ తెలిపారు. సాయిమీరా కల్చరల్ సొసైటీ అధ్యక్షుడు పోతన చారి మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో సరికొత్త రికార్డుకు తెరలేపిన చోటును అభినందించారు. ఈ కార్యక్రమంలో తిరుపతయ్య, మనోజ్, సుచిత్ర పాల్గొన్నారు.

వసంతపంచమిన అమ్మవారికి విశేష పూజలు



నవతెలంగాణ-ధర్మసాగర్

రాయిగూడెం గ్రామం మాతా నగరంలోని శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయంలో సోమవారం శ్రీ పంచమి వసంతపంచమి సందర్భంగా అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలుజరుగుతాయని ఉదయం 5 గంటలకి సుప్రభాత సేవ,అమ్మవారికి విశేష అభి షేకం, కుంకుమార్చన కార్యక్రమాలు జరుగుతుందని, తదుపరి తీర్థప్రసాద వితరణ, వసంత పంచమి, అక్షరాభ్యాసము, అన్నప్రసన్న చేసుకునే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా శనివారం బ్రహ్మశ్రీ సోమలింగేశ్వర ఆచార్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మశ్రీ రామగిరి సోమలింగం ఆచార్య, సోమ లక్ష్మి దంపతులు, రామగిరి పుష్పక్ చారి, భవ్య శ్రీ తదితరులు పాల్గొన్నారు.

సరళ సంక్షేమ సమతుల్య సామాన్య వర్గాల బడ్జెట్

పి.వి నారాయణ రావు, ప్రముఖ చార్టర్డ్ అకౌంటెంట్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఆర్థిక మంత్రి సమర్పించిన యూనియన్ బడ్జెట్ 2025, ఆదాయపు పన్ను నిర్వహణ యందు గణనీయమైన మార్పులను తీసుకువచ్చే ప్రయత్నం ముదవహం పన్ను నిర్మాణాన్ని సరళీకృతం చేయడం వ్యక్తిగత పన్ను చెల్లింపుదారులకు ఉపశమనం కల్పించడమే లక్ష్యంగా నేటి ఆర్థికపద్దు ప్రవేశపెట్టారని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ టాక్స్‌బార్ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ సిఏ పివి.నారాయణ రావు తెలిపారు.

నిరాశ పరిచిన బడ్జెట్



నవతెలంగాణ నయీంనగర్

పార్లమెంటులో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆద్యంతం నిరాశపరిచిందని తెలంగాణా ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డు పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తూపురాణి సీతారాం అన్నారు. సీతారం మాట్లాడుతూ వ్యక్తిగత ఆదాయపు పన్ను రూ.12 లక్షల వరకు లేదంటూనే స్లాబులలో రూ.4 లక్షల వరకు పన్ను లేదు, రూ.4 లక్షల నుండి రూ.8 లక్షల వరకు 5శాతం పన్ను విధిస్తూ రూ.12 లక్షల వరకు పన్ను లేదని చెప్పడం ఏమిటన్నారు. కొనుగోలు శక్తి పెరగకుండా, ప్రజలు పొదుపు చేయకుండా ద్రవ్యోల్బణం తగ్గదని, ఆదాయ పన్నులో ఉద్యోగులు పొదుపు చేసే పాత విధానం లోని 80 సి పెంచే ప్రస్తావన, గృహ నిర్మాణ రుణం, విద్యా రుణం, 80 డిడి, ఆరోగ్య బీమా ప్రస్తావనగాని లేదని. స్టాండర్డ్ డిడక్షన్ గతంలో ఉన్నట్లు రూ.75 వేలు ఉందని పెంచలేదని అన్నారు.

ఈ బడ్జెట్ ప్రైవేటీకరణను ప్రోత్సహిస్తూ కార్పోరేట్ శక్తులకు ఊతమిచ్చేదిగా వుందని ఆవేదనవ్యక్తంచేశారు. వయోవృద్ధుల సంక్షేమం ప్రస్తావనలేదని, విద్యుత్తు రంగం పూర్తిగా రాష్ట్ర పరిధిలోనిది అయినప్పటికీ కేంద్రం హైజాక్ చేసి భాగస్వామ్యం కల్పిస్తున్నదని బడ్జెట్ లో పేర్కొనడం సమాఖ్య స్ఫూర్తికి భంగం కలిగించిందిని మండిపడ్డారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం : సీఐ ప్రవీణ్‌కుమార్



నవతెలంగాణ-ధర్మసాగర్

క్రీడలతో మానసిక ఉల్లాసాంతోపాటు మంచి ఆరోగ్యాన్ని ఇస్తాయని సీఐ ప్రవీణ్‌కుమార్ అన్నారు. శనివారంమండల కేంద్రంలోని క్రీడాప్రాంగణంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గుర్రపుప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామీణ క్రీడలను నిర్వహించగా సీనియర్ క్రీడాకారులు బొడ్డు విల్సన్, బొడ్డు స్కైలాబ్‌లకు నిమిషం పాటు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్ఐ నర్సింహారావులు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు మనిషి ఆరోగ్యాన్ని ఇస్తూ, క్రమశిక్షణ నేర్పుతాయన్నారు. గ్రామీణ క్రీడలు యువతకు ఐకమత్యాన్ని నేర్పుతూ, చెడు వ్యసనాలకు పోకుండా చూస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి అజిత్ రెడ్డి, కొలిపాక గణేష్, సతీష్ పాత పల్లి సతీష్,సీనియర్ క్రీడాకారులు ఎస్ఐ రణధీర్ రెడ్డి, ఇసంపల్లి రమేష్, మహమ్మద్ ఇస్మాయిల్, సొల్లేటి అమర్ రెడ్డి, కొలిపాక శ్రీను, బొడ్డు లెనిన్, కందుకూరి అనిల్, బొడ్డు ప్రదీప్, బొల్లెద్ల పాపిరెడ్డి, మహమ్మద్ యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి





- ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి

నవతెలంగాణ-సుబేదారి

హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆల్ హమాలీవర్కర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా కార్యద ర్శి బొట్ల చక్రపాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం హమాలీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆర్ట్స్‌కళాశాల నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీగా తరలివెళ్లిన ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని అదనపు కలెక్టర్ వెంకటరెడ్డికి అందించారు. అనంతరం కార్మికుల జిల్లాకమిటీ సమావేశం రవి అధ్యక్షతన నిర్వహించగా బొట్ల చక్రపాణి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా హమాలీ కార్మికులు చేస్తున్న ఎగుమతి దిగుమతులతో రాష్ట్ర ప్రభుత్వానికి సెస్‌ల రూపంలో కోట్ల రూపాయలు వస్తున్నా వీరి సంక్షేమం కోసం ప్రభుత్వం నయాపైసా ఖర్చుచేయడంలేదని అందుకే హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డుఏర్పాటు చేసి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. జిల్లాలో ఉన్న సిమెంట్, ఐరన్, ఇతరషాపుల్లో హమాలీ కార్మికులుగా పనిచేస్తు, ఎలాంటి హక్కులు లేకుండా, రోజుకు 10 నుండి12 గంటలు పనిచేస్తుండడంతో శరీరం బండబారి, నడుం వంగిపోయి, నరాలు సచ్చుబడి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దుమ్ము, దూళి, గాలి, వెలుతురు లేకుండా పని చేయడం ఫలితంగా ఊపిరితిత్తుల జబ్బులబారిన పడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

ఇప్పటికైనా పాలకులు హమాలీల కోసం భవననిర్మాణ కార్మికుల తరహా సంక్షేమబోర్డు ఏర్పాటు చేసి సంక్షేమం కోసం పనిచేయాలని డిమాండ్ చేశారు. హమాలీలకు పని భద్రత, గుర్తింపులు ఈఎస్ఐ, పీఎఫ్ ప్రమాదబీమా, ఆరోగ్య బీమా, సౌకర్యాలు కల్పించాలని, పిల్లల చదువులకు ప్రభుత్వం సహాయం చేయాలని, 50 ఏళ్లు పైబడిన హమలీ కార్మికులకు రూ.10వేలపెన్షన్ ఇవ్వాలని, మరణిస్తే రూ.10లక్షల బీమాఇచ్చి వారి కుటుంబాన్ని అదుకోవాలన్నారు. హమాలీ కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరులో మొదటి ప్రాధాన్యనివ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ నాయకులు వెంకన్న ఆదాం, మల్లేశం , అంజయ్య, కమల్, వెంకటప్ప, రామ్మూర్తి, రమేష్, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీలు సహకరించాలి : అదనపు కలెక్టర్



నవతెలంగాణ-సుబేదారి

అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తన నియమావళి నీ పకడ్బందీగా అమలు చేయుటకు సహకరించాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి కోరారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాబోవు శాసనమండలి వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయుల నియోజకవర్గానికి జరుగుతున్న ఎన్నికల్లో పూర్తిసహకారం అందించాలని కోరారు. ఫిబ్రవరి 27 తేదీన జరగనున్న ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికలలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు ఏమైనాఉంటే వాటిని కేంద్ర ఎన్నికల సంఘానికి పంపించాల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీలప్రతినిధులకు పోలింగ్ కేంద్రాల జాబితాను, కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ఎన్నికల ప్రవర్తన నియమావలిని రాజకీయపార్టీల ప్రతినిధులకు అందజేశారు. ఈ పోలింగ్ కేంద్రాల జాబితాను రాజకీయ పార్టీల ప్రతినిధులు ఏకగ్రీవంగా ఆమోదించారు.

ఈ సమావేశంలో ఆర్డీవోలు రమేష్ రాథోడ్, కే.నారాయణ, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గాదె ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ ఈవీ.శ్రీనివాసరావు, టీడీపీ కే. శ్యాంసుందర్, వైఎస్ఆర్సిపి రజనీకాంత్, బీఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, బీఎస్పీఎం.మణి, బిజెపి నర్మెట్ట శ్రీనివాసరావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

చేపల మార్కెట్‌ను నిర్మించి మత్స్యకారులను ఆదుకోవాలి

- టీఎంకేఎంకేఎస్ జిల్లా అధ్యక్షులు నిమ్మల విజేందర్
- ఈనెల 6న మత్స్యకారుల జిల్లా సదస్సు



నవతెలంగాణ-నయీంనగర్

వరంగల్ నగరంలో చేపలు అమ్ముకుంటున్న చోటనే చేపలమార్కెట్‌లు నిర్మించి, మత్స్యకారులను ఆదుకోవాలని తెలంగాణ మత్స్య కారులు మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నిమ్మల విజేందర్ కోరారు. హనుమకొండ ఓల్డ్ బాస్ డిపో, డబ్బాల చేపలఅడ్డాల వద్ద ఫిబ్రవరి 6న జరుగు మత్స్యకారుల హనుమకొండ జిల్లా సదస్సు పోస్టర్‌ను శనివారం విజేందర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వచ్చే బడ్జెట్‌లో మత్స్యకారుల సంక్షేమం కోసం రూ.5వేల కోట్లు కేటాయించి ఖర్చుచేయాలని డిమాండ్ చేసారు. ప్రతీమత్స్య సొసైటికి రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందించాలని, జిల్లాలో ప్రతి కార్పోరేషన్ డివిజన్/ మండల కేంద్రంలో ఒక రిటేల్ చేపల మార్కెట్, ట్రైసిటీలో 10 ఎకరాల స్థలం కేటాయించి రూ.50కోట్లతో అంతర్జాతీయప్రమాణాలతో కూడిన హోల్‌సేల్ చేపల మార్కెట్‌ను నిర్మించాలని, అనేక ఏండ్లుగా ఓల్డ్ బస్‌డిపో వద్ద, కాజీపేట బాపూజీనగర్ రోడ్డుపై, ఫాతిమా రోడ్డుపై, అంబేద్కర్ భవన్ ఎదురుగా రోడ్డుపై ,పెగడపల్లి డబ్బాల బ్రిడ్జిపక్కనరోడ్డుపై,హసన్‌పర్తి చెరువుకట్టపై చేపలు అమ్ముకుంటూ జీవిస్తున్నారని వారికి అక్కడే రిటేల్ చేపల మార్కెట్‌ను నిర్మించాలని డిమాండ్ చేశారు. కుమార్‌పల్లి చేపల మార్కెట్‌లో మౌళిక వసతులు కల్పించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో మత్స్య కార్మిక సంఘం ఓల్డ్ బస్సు డిపో, డబ్బాల చేపల అడ్డానాయకులు చిరుత శ్రీలత, పోలు పద్మ, జంగిడి రజిత, వనమాల, ముప్పారం ధనలక్ష్మి, గుండె పద్మ, సంగినేని స్వప్న, జల్లి వనమాల, జర్ర శిరీష, మౌటం రామ, దాసరి రాజేశ్వరి, పెద్దమ్మలా మంజుల, బండి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

సరైన సిద్ధాంత గ్రంథ ప్రణాళికతోనే పరిశోధన ముందుకు

- కేయూ రిజిస్ట్రార్ వీ.రామచంద్రం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

సరైన సిద్ధాంత గ్రంథ ప్రణాళికతోనే పరిశోధన ముందుకు వెళ్తుందని కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం అన్నారు. విశ్వవిద్యాలయ పిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల డాక్టర్ ఎటీబీటీ.ప్రసాద్ అధ్యక్షతన జనవరి 27 నుంచి ఫిబ్ర వరి1 మధ్య నిర్వహిస్తున్న పీహెచ్‌డి పరిశోధకుల కోర్స్ వర్క్ ముగింపు సమావేశంలో ప్రసంగించారు. పరిశోధనలో ప్రవేశం పొందినప్పటి నుంచి సిద్ధాంత గ్రంథ సమర్పణ మధ్య కాలాన్ని సరిగా విభజించు కోవాలని, ముఖ్యంగా సమాచార సేకరణ, గ్రంథాలయాల నుంచి డిజిటల్ వేదికలనుంచి డేటా సేకరణ, ప్రాథమిక డేటా సేకరణ వంటి వాటిని దష్టిలో ఉంచుకొని సమయం ఏర్పాటు చేసుకోవాలి అన్నారు. సేకరించిన డేటాను అనాలసిస్ చేయటం, వచ్చిన పలితాలను పరిశీలించటం, అప్లై చేయటం, వాటికీ ఎంత సమయం ఇవ్వాలి అనేది చూడాలి, కార్యశాలలు, సెమినార్లు హాజరుకావాలి, నేర్చుకున్న విషయాలు అవపసన చేసుకోవాలి అప్పుడే పరిశోధకుడు తాను అనుకున్న సమయానికి సిద్ధాంత గ్రంధాన్ని సమర్పించగలరు అన్నారు.

ఈ కార్యక్రమంలో డీన్ ఆచార్య ఎన్. రామనాధ కిషన్, పాఠ్య ప్రణాళిక అధ్యక్షులు, ఎన్ఐటి వ్యాయమ విభాగఆచార్యులు రవికుమార్, ఆచార్య రమేష్ రెడ్డి, స్టాటిస్టిక్స్ విభాగ అధిపతి డాక్టర్ జే.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సార్ వర్సిటీలో ప్రారంభమైన సీఆర్ఎం -2025



నవతెలంగాణ-హసన్‌పర్తి

హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం అనంతసాగర్ లోని ఎస్సార్ యూనివర్సిటీ లో శనివారం మెకానికల్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో సాఫ్ట్ కంప్యూటింగ్ రిసెర్చ్ సొసైటి సౌజన్యంతో రెండు రోజుల కాంగ్రెస్ ఆన్ సిఆర్ఎం -2025 సదస్సు ప్రారంభమైంది. ఈ సదస్సు ప్రారంభించిన ముఖ్య అతిథి వరంగల్ నిట్ ప్రొఫెసర్ వాసు మాట్లాడుతూ ప్రస్తుత ప్రపంచంలో రోబోటిక్స్, కంట్రోల్స్ అంశాలకు ఎంతో ప్రధాన్యత ఉన్నట్లు తెలిపారు. భోపాల్ సిఎస్ఐఆర్ -ఎంపిఆర్ఐ సైంటిస్ట్ డాక్టర్ దీపెన్‌కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత ప్రపంచంలో మెటల్ ప్రొసెసింగ్ పై, కంపోసిట్స్ పై పరిశోధనలకు ఉన్న అవకాశాలను తెలియజేశారు.

ఈ సందర్భంగా ఎస్సార్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ దీపక్ గర్గ్ మాట్లాడుతూ ఈసదస్సులు నూతన ఆవిష్కరణలను,పరిశోధనలను తెలుసుకొనుటకు ఎంతగానో తోడ్పడుతున్నాయని తెలిపారు. రెండు రోజులుగా జరగనున్న ఈసదస్సులో 130కి పైగా పరిశోధనాపత్రాలను ప్రతినిదులు ఆన్లైన్,ఆఫ్లైన్ విధానం ద్వారా సమర్పిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లియో జోసెఫ్, డాక్టర్ పి.సమ్మయ్య ,పి.సతీశ్ కుమార్,డాక్టర్ ఎం.సుబ్బారావ్,డాక్టర్ ఎన్.ప్రవీణదేవి,డాక్టర్ కుమార్ సౌరవ్,డాక్టర్ సుబోధ్ కుమార్, సందీప్, డాక్టర్ సంతోష్, డాక్టర్ శితెందుసోమ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

- ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి
- ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ



నవతెలంగాణ-సుబేదారి

శాసనమండలి సభ్యుల ఎన్నికలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలపై ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ పి.ప్రావీణ్య ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్,ఆదిలాబాద్ పట్టభద్రులు, టీచర్స్ శాసన మండలి సభ్యుల స్థానానికి, ఉమ్మడి నల్గొండ-ఖమ్మం-వరంగల్ ఉపాధ్యాయుల స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో ఉపాధ్యాయులకు సంబంధించి 24 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి కు సంబంధించిన నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని కలెక్టర్ అన్నారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, ఆర్డీవోలు రమేష్ రాథోడ్, కే.నారాయణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తుకు ఉన్నత విద్య కీలకం



నవతెలంగాణ-హసన్‌పర్తి

విద్యార్థుల భవిష్యత్తుకు ఉన్నత విద్య కీలకమని ఎస్సార్ యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ దీపక్‌గార్గ్ అన్నారు. శనివారం మండలంలోని ఎస్సార్ యూనివర్సిటీలో జాతీయ విద్యావిధానం (ఎన్ఇపి) -2020పై ఉన్నత విద్యలో జనరేటివ్, ఇంటరాక్టివ్ ఇ-కంటెంట్, అధునాతన సాంకేతికతలను సమగ్రపరచడం" అనే అంశంపై ఒకరోజు వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి వైస్ ఛాన్సలర్ డాక్టర్ దీపక్ గార్గ్ మాట్లాడుతూ ఎస్సార్ యూనివర్సిటీ విద్యను ఆధునిక దృక్పథంతో నేర్పిస్తుందని, గంట పాటు నిర్వహించే తరగతిలో అధ్యాపకులు 10 నిమిషాలు భావనలను వివరించాలని, మిగిలిన 50 నిమిషాలు పరికల్పిత అభ్యాసం,ప్రాక్టీస్ ఆధారిత కార్యకలాపాలకు కేటాయించాలని యూనివర్సిటీలో కొత్త అభ్యాస విధానాన్ని ప్రవేశపెట్టినట్లు పేర్కొన్నారు. స్కూల్ ఆఫ్ బిజినెస్‌డీన్ డాక్టర్ ఎన్.సుమన్‌కుమార్ మాట్లాడుతూ ఈ వర్క్‌షాప్ జాతీయ విద్యా విధానం (ఎన్ఇపి) 2020 లక్ష్యాలకు అనుగుణంగా విద్యావేత్తలు, నిర్వాహకులు, ఇతర వాటాదారులకు ఉన్నత విద్యా రంగంలో ఈ సాంకేతికతలను సమర్థవం తంగా సమగ్రపరచడానికి అవసరమైన జ్ఞానం, నైపుణ్యాలను అందించడానికి రూపొందించబడిందని తెలిపారు.

ఈ కార్యక మంలో ప్రొఫెసర్ కే.శ్రీనివాస్, డాక్టర్ టి.శ్రీనివాస్,డాక్టర్ రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ విద్యావిధానం అమలుపై ఎన్ఐటిలో శిక్షణ



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్‌లో 'జాతీయ విద్యా విధాన అమలు', 'ఉన్నత విద్యా సంస్థల్లో వ్యూహాలు, భవిష్యత్ దిశ' అనే అంశంపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం శనివారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ఐఐటీ భిలాయ్ డైరెక్టర్ ప్రొఫెసర్ రాజీవ్ ప్రకాశ్, ఐఐటీ రోపర్ డైరెక్టర్ ప్రొఫెసర్ రాజీవ్ అహుజా, ఎన్ఐటీ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుభుధి, డీన్ అకాడెమిక్స్ ప్రొఫెసర్ ఏ. శరత్ బాబు, జాతీయ విద్య విధాన అమలు కమిటీ చైర్‌పర్సన్ ప్రొఫెసర్ డీవీఎస్ఎస్ శివ శర్మ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఈ శిక్షణ మాలవ్య మిషన్ టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ సహకారంతో నిర్వహిస్తున్నారు. ఎన్ఐటీవరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుభుధి, వివిధ సంస్థల డైరెక్టర్లు ఈ కార్యక్రమానికి ప్రోత్సహించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్ఐటి వరంగల్, ఐఐటీ రోపర్ ఐఐటి భిలాయ్ మధ్య అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు.

భీమారం చేరుకున్న బీసీ సైకిల్ యాత్ర

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

బీసీ రాజకీయ యుద్ధభేరి సైకిల్ యాత్రను శనివారం ఉదయం ఈ సైకిల్ ర్యాలీకి కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బీసీ రాజకీయ గర్జనకు జిల్లాలోని వివిధ మండలాలతో పాటు ప్రతి ఒక్క గ్రామం నుండి బీసీలు ఆదివారం జరగబోయే బీసీ రాజకీయ యుద్ధభేరి కు తరలి రావాలని, వచ్చి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దేశిని వీరాస్వామి, జక్కుల విజయ్‌కుమార్, కొడారి కుమార్, జక్కుల శాంతన్, భైరబోయిన శ్రవణ్, చింతల శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన రిజిస్ట్రార్‌ను కలిసిన పింగిళి ప్రిన్సిపాల్

నవతెలంగాణ-నయీంనగర్

కాకతీయ విశ్వవిద్యాలయ నూతన రిజిస్ట్రార్‌గా బాధ్యతలు చేపట్టిన ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం ని పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి.చంద్ర మౌళి, వైస్ ప్రిన్సిపాల్ సుహాసిని, ఐక్యూ ఏసీ కో-ఆర్డినేటర్ డాక్టర్ సురేష్ బాబు, కళాశాల అడిషనల్ కంట్రోలర్ రాజిరెడ్డి, చరిత్ర విభాగాధిపతి డాక్టర్ శ్రీనివాస్ తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసి శాలువా, పుష్ప గుచ్ఛంతో సత్కరించారు.



విద్యార్థులకు చైర్లు, పరీక్ష ప్యాడ్స్ పంపిణీ

నవతెలంగాణ-గణపురం



మండలంలోని చెల్పూర్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు 65 రీడింగ్ చైర్లతో పాటు రైటింగ్ ప్యాడ్లను పాఠశాల విద్యార్థులకు లైబ్రరీకి 30 చైర్లను ఐడిబిఐ బ్యాంకు భూపాలపల్లి శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా అందించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొలువుల అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమానికి గణపురం మండల విద్యాశాఖ అధికారి ఉప్పలయ్య, ఏజీఎం ఐడిబిఐ బ్యాంకు వరంగల్ బ్రాంచ్ హెడ్, రాహుల్ , భూపాలపల్లి బ్రాంచ్ మేనేజర్ భాస్కర్. హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు. సాధించాలన్నారు. ప్రతి విద్యార్థి ఒక గోల్‌తో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ అడప విజయ, పాఠశాల ఉపాధ్యాయులు జ్యోతి, సత్యనారాయణ. ఆకుల అశోక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎస్ఎస్‌సీ విద్యార్థులకు ప్రత్యేక బోధన

విరామంలో స్నాక్స్ పంపిణీ

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ



ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుకుంటున్న విద్యార్థులకు ప్రత్యేక తంగతులను నిర్వహిస్తున్నట్లు శనివారం ఎంఈఓ కోయ్యడ మల్లయ్య తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుకుంటున్న విద్యార్థులకు ఉదయం 8గంటల నుంచి 9 గంటల వరకు, సాయంత్రం నాలుగు గంటల 15నిమిషాల నుండి 5గంటల15నిమిషాల వరకు అదనపు తరగతులు నిర్వహించి విరామంలో విద్యార్థులకు స్నాక్స్‌ని పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఎంఈఓ కార్యక్రమాన్ని ప్రారంభించారు.



ఇసుక క్వారీల్లో మైనింగ్ కమిషర్ ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని బొమ్మపూర్, ఎల్కేశ్వరం, అన్నారం, పూసుకుపల్లి గ్రామాల వద్ద ఇసుక క్వారీలను శనివారం రాష్ట్ర మైనింగ్ కమిషనర్ శశాంక్ గోయల్, భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ, కాటారం సబ్ కలెక్టర్ మియాంక్‌సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ మధ్యకాలంలో ఇసుక క్వారీల యజమానులు అక్రమ దందా, అదనపు బకెట్లు ప్రతి లారీకి రూ.2500 వెచ్చించి సమయ పాలన లేకుండా లోడింగ్, అన్‌లోడింగ్ వద్ద వసూళ్ల దందాపై అడిగి తెలుసుకున్నారు. ఇసుక క్వారీ కాంట్రాక్టర్లు స్థానికంగా ఉండే టీజీఎండిసి అధికారులు, సిబ్బంది కుమ్మక్కై ఇసుక దందా నడుపుతూ ప్రభుత్వానికి ఆదాయానికి గండికొడుతున్నారనే ఆరోపణలు రావడంతో ఆకస్మిక తనిఖీలు చేపట్టినట్టు సమాచారం. జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్ నివేదిక ప్రకారం టీజీఎండిసి అధికారులపై, ఇసుక క్వారీ కాంట్రాక్టర్లపై, టీజీఎండిసి సిబ్బందిపై చర్యలు తీసుకొనే అవకాశం ఉందని సమాచారం.ఈ పర్యటన ఎవరికి తెలియకుండా గోప్యంగా ఉంచారు. వీరి వెంట తాసిల్దార్ రాథోడ్, ఎంపీడీవో కే వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహసీల్దార్ కృష్ణ ఉన్నారు.

రెండు నూతన జీపీలకు ప్రతిపాదనలు

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని కిస్టరావుపేట, కుంట్లం గ్రామాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినట్లు ఎంపీడీవో కె వెంకటేశ్వర్లు, ఎంపీవో ప్రసాద్ తెలిపారు. స్థానిక ప్రజలు ప్రజా ప్రతినిధుల అభిప్రాయ సేకరణతో నివేదిక రూపొందించి ప్రభుత్వానికి పంపించినట్లు వారు తెలిపారు. ప్రస్తుత గ్రామపంచాయతీలకు కిలోమీటర్ రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామాలను పంచాయతీలుగా ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ఈ మేరకు ఆయా గ్రామాలలో ప్రజాభిప్రాయ సేకరణ చేశామని చెప్పారు. మండలంలోని గిరిజన గ్రామాలైన కిష్ట రావు పేటలోని 460, కుంట్లం 340మంది జనాభా గల గ్రామాల పరిపాలన సౌలభ్యం కోసం గ్రామపంచాయతీలో ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించామని తెలిపారు. దీంతో రెండు గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



విద్యాప్రమాణాల పెంపుకు కృషి చేయాలి

జిల్లా విద్యాధికారి రాజేందర్

నవతెలంగాణ-గణపురం

విద్యార్థుల్లో విద్యా ప్రమాణాల పెంపుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాధికారి ముద్దమల్ల రాజేందర్ అన్నారు. శనివారం చెల్పూర్ ఉన్నత పాఠశాలలో రెండు రోజుల పాటు జిల్లాలోని స్కూల్ అసిస్టెంట్ టీచర్లుకు జరుగుతున్న కెరీర్ గైడెన్స్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కోర్సు డైరెక్టర్ అకాడమిక్ మానిటరింగ్ అధికారి కాయిత లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాజేందర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉత్తీర్ణత శాతం పెంపుకు గుణాత్మక విద్యా ప్రమాణాలు అభివృద్ధి కావడానికి ఈ శిక్షణ దోహదం చేస్తుందని అన్నారు. శిక్షణలో నేర్చుకున్న విషయాలు ఆయా పాఠశాలల్లో అమలు చేయాలని, విద్యార్థుల ప్రవర్తనలో మార్పు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో సియంఓ సామల రమేష్, ప్లానింగ్ కో ఆర్డినేటర్ రాజగోపాల్, మండల విద్యాధికారి ఉప్పలయ్య, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్, రిసోర్స్ పర్సన్స్ చల్లా కిషన్‌రెడ్డి, అమల సుమారు 86 మంది స్కూల్ అసిస్టెంట్ టీచర్లు పాల్గొన్నారు.



ఘనంగా భక్త మార్కండేయ జయంతి

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల పద్మశాలి వీవర్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు ఈగ కోటేశ్వర్ ఆధ్వర్యంలో భక్త మార్కండేయ జయంతి వేడుకలను శనివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల కేంద్ర పద్మశాలి నాయకులు రాష్ట్ర చేనేత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు కట్కూరి నరేందర్ హాజరై మార్కండేయ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి చింతకింది శ్రీనివాస్, కోశాధికారి సామల రాజేందర్, క్యాతం మార్కండేయ, వెల్దండి సత్యనారాయణ, కందుల రమేష్, చింతకింది దశరథం, లకుమ్ చంద్రమౌళి, చిప్ప విశ్వనాథం, మండల నాయకులు పాల్గొన్నారు.

గణపురం : మండలంలోని చెల్పూరు శ్రీ మార్కండేయ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు దుంప నర్సయ్య ఆధ్వర్యంలో శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలు శనివారం పద్మశాలి సంఘం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి కొత్త వెంకటేశ్వర్లు. సాంబమూర్తి దేవాలయం చైర్మన్ రామదాసు ప్రభాకర్, వర్తక సంఘం అధ్యక్షులు పుట్టపాక కిరణ్, ఉపాధ్యక్షులు ముదురుకోళ్ల రమేష్, అందె రమేష్, బూర ప్రవీణ్, దుంప రమేష్, సామల సుధాకర్, దుంప రాజు, దుంప రాజమొగిలి తదితరులు పాల్గొన్నారు.

రేపు వసంత పంచమి

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని కాలేశ్వరం ముక్తేశ్వర దేవాలయంలో సోమవారం వసంత పంచమి సందర్భంగా మహా సరస్వతిదేవి ఆలయంలో ఉదయం 9.30గంటలకు సామూహిక అక్షర శ్రీకార మహోత్సవం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు ఈవో ఎస్ మహేష్, పర్యవేక్షకులు బి శ్రీనివాస్ గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం రథసప్తమి సందర్భంగా సూర్యనారాయణ స్వామివారి ఆలయంలో ఉదయం 10గంటలకు ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించనున్నట్టు తెలిపారు.

పట్టుదలతో చదివి ఉన్నతంగా ఎదగాలి

కళాశాలలోని సమస్యలన్నిటిని పరిష్కరిస్తాం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



పట్టుదలతో చదివి ఉన్నతంగా ఎదగాలని భూపాలపల్లి ఎమ్మెల్యే ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు సూచించారు. శనివారం భూపాలపల్లి క్రిష్ణకాలనీలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మధ్యాహ్న భోజనాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యేకు కళాశాల ప్రిన్సిపల్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారు పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రజా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేసేందుకు సన్నహాలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఉన్నత పాఠశాల స్థాయి వరకు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం తిని సాయంత్రం తరగతులకు హాజరయ్యేవారని, ఇంటర్ విద్యార్థుల విషయానికి వచ్చేసరికి మధ్యాహ్న భోజనం అందకపోవడంతో విద్యార్థులు పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఉందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రజా ప్రభుత్వం ఆలోచన చేసి విద్యార్థుల కోసం మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. కాగా, నేటి నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు పూర్తి అయ్యేంతవరకు జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పెరుమాండ్ల తిరుపతిగౌడ్‌కు ఎమ్మెల్యే శాలువా కప్పి అభినందించారు. అనంతరం విద్యార్థులకు ఎమ్మెల్యే స్వయంగా మధ్యాహ్న భోజనాన్ని వడ్డించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మౌలిక వసతులను ఏర్పాటు చేసిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర స్టేట్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాశ్‌రెడ్డి, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ తిరుపతి గౌడ్,పట్టణ అధ్యక్షుడు దేవన్, కాంగ్రెస్ నాయకులు బుర్ర కొమురయ్య అంబాల శ్రీనివాస్, అప్పం కిషన్, మాజీ కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, టీపీసీసీ సభ్యులు చల్లూరి మధు,ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, తదితరులు పాల్గొన్నారు.

కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేకం కేంద్ర బడ్జెట్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



కార్మిక, రైతు, ప్రజావ్యతిరేక, కేంద్ర బడ్జెట్ 2025-26 50,65,345 కోట్లతో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్లో ప్రవేశ పెట్టిందని గత బడ్జెట్ కంటే సుమారు 3 లక్షల కోట్లు ఈ బడ్జెట్‌లో అదనంగా కేటాయించిన, జీడిపి లోటు 4.4శాతంగా చూపడం ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడనున్నదని సిఐటియు,రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల రాష్ట్ర కమిటీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.అందులో భాగంగానే శనివారం భూపాలపల్లిలో కార్మిక సంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్‌లో ఫిస్కల్ రెవెన్యూ లోటు రూ.15,68,936 కోట్లు కాగా నికర లోటు రూపాయలు 5,23,246 కోట్లు. మొత్తం బడ్జెట్లో మార్కెట్ అప్పులు రూ 11,53, 834 కోట్లు మరియు ఇతర అప్పులు, రూ 15,66, 452 కోట్లు. మొత్తం అప్పులు రూ 27, 20, 286 కోట్లుగా ప్రతిపాదించడం ప్రస్తుత ఆర్థిక సంక్షోభ పరిస్థితుల్లో మన ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడనున్నది. ఈ నేపథ్యంలో 2025-26 కేంద్ర బడ్జెట్‌ని తెలంగాణ రాష్ట్రంలోని కార్మిక,రైతాంగ, వ్యవసాయ కార్మికులు తీవ్రంగా వ్యతిరేకించాలని పిలుపునిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు చెన్నూరు రమేష్, ఆకుదారి రమేష్, వెలిశెట్టి రాజయ్య. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పోలం చిన్న రాజేందర్,మడకం నిర్మా, రైతు సంఘం నాయకులు రాధారపు మల్లయ్య,తదితరులు పాల్గొని నిరసన వ్యక్తం తెలిపారు.

పట్టు పరిశ్రమతో అధిక లాభాలు

అవగాహన సదస్సులో

ఆ శాఖ సంయుక్త సంచాలకులు అనసూయ

నవతెలంగాణ-చిట్యాల



తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వచ్చే పట్టు పరిశ్రమను రైతులు ఏర్పాటు చేసుకుని అధిక లాభాలను గడించాలని పట్టు పరిశ్రమ శాఖ సంయుక్త సంచాలకులు అనసూయ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో పట్టు పరిశ్రమపై రైతులుతో కలిసి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పట్టు పరిశ్రమ అధికారి పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఏడాది ఏడు నుంచి ఎనిమిది పంటలు తీసుకునే విధంగా పట్టు పరిశ్రమ సాగు చేసుకోవాలని సూచించారు. పట్టు పరిశ్రమ షెడ్డు ఏర్పాటు కోసం ప్రభుత్వం నుండి రాయితీ ఇవ్వబడుతుందని పేర్కొన్నారు. ఇలాంటి వాటిని పట్టు రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పట్టు పరిశ్రమపై తక్కువ పెట్టుబడితో వచ్చే లాభాల పట్ల సాంకేతిక లోపాల పట్ల రైతులకు వివరించారు. పంట పండిన తరువాత ధరతో పాటు ప్రభుత్వం బోనస్ ఇస్తుందన్నారు. మార్కెట్లో పట్టు పరిశ్రమకు అధిక డిమాండ్ ఉందని తెలిపారు. కార్యక్రమంలో పట్టు పరిశ్రమ అధికారి పి సమ్మయ్య, సంయుక్తాధికారి శ్రీనివాస్, పట్టు పరిశ్రమ సాంకేతిక అధికారి దేవరాజు, జి సారయ్య సహాయ సాంకేతిక అధికారి, రైతులు ఏలేటి శ్రీనివాస్‌రెడ్డి, ఆముదాలపెల్లి శ్రీనివాస్, కనుకుల మల్లారెడ్డి, రాజేంద్రప్రసాద్, సూర మనోహర్, కోడెల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి జాగటి రవితేజ

జిల్లా మహాసభల గోడ పత్రికల ఆవిష్కరణ

నవతెలంగాణ-తాడ్వాయి



పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్మెంట్‌లు వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి జాగటి రవితేజ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఈ నెల ఫిబ్రవరి 10, 11వ తేదీన జిల్లా కేంద్రంలోని డిఎల్ఆర్ గార్డెన్‌లో నిర్వహించే ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను విజయవంతం చేసి, జయప్రదం చేయాలని ప్రభుత్వ కళాశాలలో గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి జాగటి రవితేజ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీమార్స్మెంట్ రాక పేద, మధ్యతరగతి విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని ఎస్సీ విద్యార్థులకు ప్రత్యేక హాస్టల్ లేక మారుమూల ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు జిల్లా కేంద్రంలో చదువుకోవాలంటే అనేక ఇబ్బందులు పడుతున్నారని, కొంతమంది చదువులు మానేసి విద్యకు దూరమవుతున్నారని మండిపడ్డారు. ఈ ఫిబ్రవరి 10, 11వ తేదీల్లో ములుగు జిల్లా కేంద్రంలోని డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ లో జరుగు ఎస్ ఎఫ్ ఐ జిల్లా మహాసభలకు అందరూ కలిసి వచ్చి జయప్రదం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి

ములుగు డీపీఎంఓ సంజీవరావు

నవతెలంగాణ-తాడ్వాయి



మండలంలోని ఊరట్టం ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల ఇంగ్లీష్ మీడియంలో శనివారం విద్యార్థినీలకు, కుష్టివ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థినీలతో భారీ ర్యాలీ నిర్వహించి, ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం డిప్యూటీ ప్యారా మెడికల్ ఆఫీసర్ (డిపిఎమ్ఓ) నీరటి సంజీవరావు మాట్లాడుతూ.. విద్యార్థుఉ కుష్టు వ్యాధిపై అవగాహన పెంచుకోవాలని, వ్యాధిపై ప్రజల్లో ఉన్న అపోహలను దూరం చేయాలన్నారు. వ్యాధిని ఆరంభ దశలో గుర్తించి చికిత్స అందిస్తే అంగవైకల్యం రాకుండా నివారించవచ్చు అన్నారు. శరీరం పైన తెల్లని రాగి రంగు మచ్చలు కలిగి ఉండి స్పర్శను కోల్పోయి ఉన్నట్లయితే లెప్రసి లక్షణాలు ఉన్నట్లుగా భావించి, దగ్గర్లోని ప్రభుత్వ ఆస్పటల్‌ని సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కల్తీ శ్రీనివాస్, సమ్మయ్య, హెచ్.వి సరస్వతి, హెల్త్ అసిస్టెంట్ చేల తిరుపతయ్య, ఏఎస్ఎం రాజ్యలక్ష్మి, ఆశా కార్యకర్త, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు జెర్సీల అందజేత

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని కాలేశ్వరం గ్రామంలో యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఐపీఎల్ తరహా కేపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ రాప్ప-రాప్ప టీం సభ్యులకు లక్ష్మి పౌల్ట్రీ ఆధ్వరంయలో శనివారం ఆడప సమ్మయ్య క్రీడాకారులకు జెర్సీలు అందజేశారు. ఈ సందర్భంగా రాప్ప-రాప్ప టీం తరుపున సమ్మయ్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.





'పది'పై పట్టింపు కరువు..?

నవతెలంగాణ-మల్హర్‌రావు

పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు విద్యాశాఖ విడుదల చేసిన ప్రత్యేక ప్రణాళిక అమలుకు నోచుకోవడం లేదు. పరీక్షల విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రణాళిక రూపొందించారు. కానీ దీని అమలులో మాత్రం అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రణాళిక ప్రకారం ముందుగా సిలబస్ పూర్తి చేసి, విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయాలి. కానీ ఈ ప్రక్రియ మాత్రం మండలంలో కొనసాగడం లేదు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల తాడిచెర్లలో 39, మల్లారంలో 14, వళ్లెంకుంటలో 07, పెద్దతూండ్లలో 06, ఎడ్లపల్లిలోని మోడల్ స్కూళ్లో 58, దుబ్బపేటలోని కస్తూర్బా ఆశ్రమ పాఠశాలలో 28మొత్తం 152 మంది పదో తరగతి విద్యార్థులు ఉన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందించేందుకు రూపొందించిన ప్రణళిక అమలు కావడం లేదు. పదో తరగతి విద్యార్థులకు సిలబస్ జనవరి వరకు పూర్తి చేయాలని నిబంధనల్లో పేర్కొన్నారు. మండల విద్యాశాఖ మాత్రం డిసెంబర్ వరకు సిలబ సను పూర్తి చేయాలని నిర్దేశించింది. కానీ ఇప్పటి వరకు కేవలం 70శాతం మాత్రమే పూర్తి చేసినట్లుగా తెలుస్తోంది. పదోన్నతులు, బదిలీల ప్రక్రియతో సిలబస్ పూర్తి చేయడంలో జాప్యం జరిగింది.

ప్రత్యేక తరగతులు నిర్వహించాలి

పాఠశాలలో ఉత్తమ ఫలితాల కోసం విద్యా శాఖ రూపొందించిన ప్రత్యేక ప్రణాళికను పట్టించుకునే వారు కరువయ్యారు. ఈ ప్రణాళిక ప్రకారం ప్రతిరోజూ సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలి. ఇందుకోసం ప్రత్యేక రిజిస్టర్ ఏర్పాటు చేయాలి.

తాడ్వాయి ప్రత్యేక అధికారిగా సురేష్‌కుమార్

నవతెలంగాణ-తాడ్వాయి



ములుగు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వి సురేష్ కుమార్ తాడ్వాయి మండల ప్రత్యేక (స్పెషల్ ఆఫీసర్) అధికారిగా శనివారం బాధ్యతలను స్వీకరించారు ఈ సందర్భంగా మండలంలోని వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులను కలిసి మాట్లాడి, సమావేశమయ్యారు.



మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలో ఇటీవల మృతి చెందిన కొండపర్తి గ్రామానికి చెందిన ఈసం నాగయ్య కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు శనివారం 50కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు అందజేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ పార్టీ కార్యకర్త ఈసం సుదర్శన్ కుటుంబానికి బీఆర్ఎస్ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఏటూరు నాగారం ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ దుర్గం రమణయ్య, మాజీ జడ్పిటిసి రామసహాయం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ, తాజా మాజీ సర్పంచ్ జాజ చంద్రం, మేడారం ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ రేగ నరసయ్య, తాడ్వాయి గ్రామ కమిటీ అధ్యక్షులు తుమ్మల రాజేందర్ ముదిరాజ్, కొర్నెబెల్లి శేషగిరిరావు, యూత్ సభ్యులు చీమల శ్రవణ్, సోషల్ మీడియా ఇంచార్జ్ పాయం ప్రేమ్, సోలం రాము, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షులుగా రాయకొమురు

నవతెలంగాణ-టేకుమట్ల

తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షుడిగా ఉడుత రాయకొమురును, కార్యదర్శిగా పోతనవేణి కుమారును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం జిల్లా కార్యదర్శి చింతల రజనీకాంత్ తెలిపారు. శనివారం ఆయన మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో మండల కమిటీని నియమించారు. ఈ సందర్భంగా రజనీకాంత్ మాట్లాడుతూ.. జిల్లాలోకి నకిలీ విత్తనాలు, నకిలీ పురుగు మందులు రావడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరను కేంద్ర ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేశారు. లేనియెడల రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.



ఉత్తమ అవార్డు గ్రహీతకు సన్మానం

నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన ప్రజాపక్షం దినపత్రిక జర్నలిస్టు కాట్రేవుల ఐలయ్య తెలంగాణా రాష్ట్ర ఉత్తమ అవార్డును అందుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని శనివారం చిట్యాల మండల యాదవ సంఘం ఆధ్వర్యంలో ప్రెస్‌క్లబ్‌లో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా చిట్యాల మండల యాదవ సంఘం అధ్యక్షులు కాట్రేవుల కుమార్ మాట్లాడుతూ చిట్యాల మండల విలేకరిగా కొనసాగుతూ ఉత్తమ కథనాలు రాసినందుకు ఆ సంస్థ చేత తెలంగాణ రాష్ట్ర అవార్డు అందుకున్నందుకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మండల యాదవ సంఘం అధ్యక్షులు కాట్రేవుల కుమార్ యాదవ్, భూపాలపల్లి డివిజన్ కమిటీ అధ్యక్షులు చిలుకల రాయకొమురు యాదవ్, సొసైటీ నాయకులు మర్రి నరేష్, డివిజన్ కమిటీ నాయకులు కొండ కృష్ణయాదవ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
ఆదివారం | ఫిబ్రవరి 02, 2025 | www.navatelangana.com

రామకృష్ణ విద్యాలయంలో వెజిటేబుల్ డే



నవతెలంగాణ-బచ్చన్నపేట

శ్రీ రామకష్ణ ఉన్నత విద్యాలయంలో నర్సరీ నుండి 2వ తరగతి వరకు గల విద్యార్థులచే వెజిటేబుల్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరాస్పాండెంట్ కరికే ఊర్మిళ ప్రసాద్ బాబు, ప్రిన్సిపాల్ నిమ్మ రాంరెడ్డిలు మాట్లాడుతూ విద్యార్థులకు కూరగాయల ప్రాముఖ్యత, పోషకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గొడుగు శారదా, ముద్రకోల జ్యోతి, ఏళ్ళ స్వప్న, బొమ్మెన మయూరి, నీల శైలజ, పాతకోటి నికిత, గుడ్ల సౌజన్య, బత్తిని అనూష, గర్నపల్లి సుధారాణి, కంటెం స్పందన తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్ఎల్ఎన్ ప్రజ్ఞోత్సవంలో విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల స్థాయిలో ప్రజ్ఞోత్సవం-కాంపిటీషన్స్ కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగాయి. రాష్ట్ర విద్యాశాఖ ఆదేశానుసారం, శనివారం మండల కేంద్ర ప్రాథమిక పాఠశాలలో మండలస్థాయి ప్రజ్ఞోత్సవం-కాంపిటీషన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి పడాల విష్ణుమూర్తి కన్వీనర్‌గా, క్లస్టర్ నోడల్ అధికారులు మల్లికార్జున్ , శ్రీలతలు కో-కన్వీనర్స్'గా , రిసోర్స్ పర్సన్స్ సభ్యులుగా వ్యవహరించారు. ఈ ప్రజ్ఞోత్సవంలో మండల పరిధిలోని 22 ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల నుండి దాదాపు 200 మంది విద్యార్థులు ,50మందిఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్పీలు కోటీ, నరేందర్, మాచర్ల ప్రభాకర్ గౌడ్, రాజు, ఉపాధ్యాయులు లక్ష్మణ్ గౌడ్, అలెగ్జాండర్, ప్రవీణ్ కుమార్, గూడెల్లి కృష్ణ, నవీన్‌కుమార్, సత్తయ్య, భాస్కర్ కుమార్, టి.మార్త, సమ్మక్క, జయలలిత, సత్యనారాయణ, కష్ణమూర్తి, జయలత, మంజుల, లలిత, పద్మలత, డి.లావణ్య, జడ్జీలు లక్ష్మి, మమత,జ్యోతి, కష్ణమూర్తి, సీఆర్పీలు హేమలత, మమత, జ్యోతి,వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా విద్యాశాఖాధికారి సస్పెండ్ చేయాలి



నవతెలంగాణ-జఫర్‌గడ్

నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలపై విచారణ చేయకుండా విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారిని వెంటనే విధుల నుండి తొలగించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి యాకన్న రాథోడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో మోడల్ స్కూల్ లో ఏర్పాటు చేసిన సమావేశానికి మండల కార్యదర్శి సిరికొండ అర్జున్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా యాకన్న రాథోడ్ హాజరై మాట్లాడుతూ గత రెండు నెలలు క్రితం దేవరుప్పుల మండలంలోని బాలయేసు స్కూల్ పై డీఈవోకి ఫిర్యాదు చేస్తే కనీసం విచారణ కూడా జరపకుండా బాలాయేసు స్కూల్ యాజమాన్యంతో కుమ్మక్కై తొత్తుగా వ్యవహరిస్తున్నారన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నా డిఇఓ గారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అనుభవం లేని డ్రైవర్స్ తో బస్సులను నడుపుతున్నారని డిటిఓకి కూడా ఇచ్చిన ఫిర్యాదు పై విచారణ జరపకుండా తన ఇష్టానుసారంగా విచారణ జరిపి అవగాహన కలిపించినం అని చేతులు దులుపుకున్నారన్నారు.

స్కూల్ యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకునే వరకు ఉద్యమాలు చేస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు శ్రీకాంత్, హరీష్ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములకు హద్దులు వేసి బోర్డునాటాలి



నవతెలంగాణా-జఫర్‌గడ్

మండల కేంద్రంలోని, మండలంలోని ప్రభుత్వ భూము లకు హద్దులు నిర్ణయించి ప్రభుత్వ బోర్డు పెట్టి అక్రమ కట్టడాలను అరికట్టాలని సీపీఐ(ఎం) మండల, గ్రామ కార్యదర్శులు గుండెబోయిన రాజు, వడ్లకొండ సుధాకర్‌లు పేర్కొన్నారు. శనివారం జనగామ జిల్లా కలెక్టరేట్లో ఏవో మన్సూర్కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ రాజులు మాట్లాడుతూ మండలంలో మండల కేంద్రంలో అక్రమకు గురవుతున్నప్రభుత్వ భూములు కాపాడాలని సీపీఐ(ఎం) మండల కమిటీ తరపున ఏవోకు విజ్ఞప్తి చేశారు. మండలంలో ఉన్నటువంటి ప్రభుత్వ భూములు గుర్తించి హద్దులు ప్రభుత్వ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. జఫర్‌గడ్ రెవెన్యూ పరిధిలోని అసైన్డ్ భూమి సర్వే నెంబర్ 1531/ఎ, 1521/4/1లో అక్రమ కట్టడాలను అరికట్టాలన్నారు. అలాగే ప్రభుత్వ భూములకు ఫినిషింగేసి రక్షించాలన్నారు. లేనిపక్షంలో సీపీఐ(ఎం)పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ భూములలో పేదల చేత గుడిసెలు వేసి పేద ప్రజలకు పంచుతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండెబోయిన రాజు, మండల కమిటీ సభ్యులు వడ్లకొండ సుధాకర్, వేల్పుల పెద్దరాములు జిల్లా కమిటీ సభ్యులు ఎండే షబానా శతి చిన్న రాములు యాకన్న నాయకులు శంషాద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ లైన్ ఇన్‌స్పెక్టర్ అవార్డు గ్రహీతకు సన్మానం



నవతెలంగాణ-పాలకుర్తి

విద్యుత్ శాఖలో పాలకుర్తి లైన్ ఇన్‌స్పెక్టర్‌గా నిచేస్తున్న అల్వాల మహేందర్ రెడ్డి ఉత్తమ ఉద్యోగిగా అవార్డు అందుకోవడం అభినందనీయమని టిఆర్వికేఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు, జనగామ రీజనల్ కార్యదర్శి పి వేణుగోపాలరావు అన్నారు. పాలకుర్తి లైన్ ఇన్‌స్పెక్టర్‌గా నిచేస్తున్న అల్వాల మహేందర్ రెడ్డిని 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఎన్పీడీసీఎల్ సిఎండి అవార్డు తోపాటు ప్రశంసా పత్రాన్ని అందించడంతో శనివారం టి ఆర్ వి కె ఎస్ స్టేషన్ ఘన్పూర్ డివిజన్ అధ్యక్షులు కే.రాజలింగం ఆధ్వర్యంలో మహేందర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వేణుగోపాలరావు మాట్లాడుతూ 32 సంవత్సరాలుగా విద్యుత్ శాఖలో పనిచేస్తూ విధి నిర్వహణలో ప్రజలకు సేవలు అందిస్తూ కార్మికుల సమస్యల పరిష్కారంలో అహర్నిశలు కృషి చేస్తున్న మహేందర్ రెడ్డి ఉత్తమ ఉద్యోగిగా అవార్డు అందుకోవడం గర్వకారణం అన్నారు.

ప్రజలతోపాటు కార్మికుల మన్ననలు పొంది విద్యుత్ శాఖలో తనదైన ముద్ర వేశారని తెలిపారు. మరోనాలుగేళ్లపాటు ప్రజలకు మెరుగైన సేవలందిస్తూ విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారంలో నిరంతరం ఉద్యమించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఘన్పూర్ డివిజన్ సెక్రెటరీ పి.మహేందర్, ట్రెజరర్ ఎస్ సాయిలు, సురేందర్‌రెడ్డి, జనగామ డివిజన్‌సెక్రెటరీ నాగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ నహీం, లక్ష్మారెడ్డి, బాలాజీ, శ్రీనివాస్, సునీల్, బాలు పాల్గొన్నారు.

రేపు పీవీఆర్‌లో సామూహిక అక్షరాభ్యాసం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని వనపర్తి పివిఆర్ పాఠశాలలో ఈనెల 2న సోమవారం ఉదయం 11 గంటలకు వసంత పంచమి సందర్భంగా పాఠశాలలో వేద పండితులైన బ్రాహ్మణోత్తములచే సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమము ఉందని పాఠశాల కరస్పాండెంట్ పప్పు వెంకట్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు . ఈ దివ్య కార్యక్రమంలో తల్లిదండ్రులందరూ మూడు నుండి ఐదు సంవత్సరంలో పిల్లలతో పాల్గొని సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

ఛలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి

నవతెలంగాణ-బచ్చన్నపేట

ఈనెల 7న హైదరాబాద్‌లో నిర్వహించనున్న వేయి గొంతులు- లక్ష డప్పులు కార్యక్రమానికి డప్పు కళాకారులు, మాదిగ, ఉపకులాల ప్రజలు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఎంఎస్ పి సీనియర్ నాయకులు అనువాల నర్సింగరావు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి ఆల్వాల రాజు మాదిగ, టౌన్ అధ్యక్షుడు అల్వాల విజయ్‌కుమార్‌మాదిగలు పిలుపునిచ్చారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడారు. ఈ సమావేశంలో ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ నాయకులు పాకాల కుమార స్వామి, అల్వాల అనిల్ కుమార్, నల్ల అంజయ్య, అల్వాల రమేష్, బందరం చిరంజీవి మాదిగ,అల్వాల సిద్దులు మాదిగ, అలవాల నర్సింగరావు మాదిగ, అల్వాల నిఖిల్ కుమార్ మాదిగ, నా ఉదయ్ కుమార్ మాదిగ, బన్నీ మాదిగ,కర్రె విజయ్ మాదిగ, కర్రె బిక్షపతి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

పంటల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ గోపి



నవతెలంగాణ-పాలకుర్తి

రైతులు సాగు చేసిన పంటలను క్షేత్రస్థాయిలో సందర్శించి ఆన్లైన్లో నమోదు చేయాలని వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ గోపి ఏఈఓ లకు సూచించారు. శనివారం వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ గోపి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో ఏఈవోలు పాలకుర్తి రైతు వేదికలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోపి వీడియో కాన్ఫరెన్స్లో మాట్లాడుతూ ప్రతి ఏ ఈ ఓ తమ పరిధిలో గల రెండు వేల ఎకరాల్లో సర్వే నంబర్ల వారిగా పంటల వివరాలను పొందుపరచాలని ఆదేశించారు. రైతు భరోసా ల భాగంగా సాగుకు యోగ్యం లేని భూములను రెవెన్యూ శాఖ అధికారుల నుండి సమాచారం తీసుకుని రైతు భరోసా నుండి తొలగించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయి సాగు వివరాలను సేకరించాలని, రైతు భరోసా కోసం దరఖాస్తులు చేసుకున్న రైతుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి చెట్లను, గుట్టలను తొలగించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వ్యవసాయ శాఖ పాలకుర్తి డివిజన్ ఉపసంచాలకులు అజ్మీర పరశురాం నాయక్, ఏ ఈ ఓ లు రాధిక, వెంకటేష్, దీపక్, కీర్తి,

కేంద్ర బడ్జెట్ పేదల వ్యతిరేక బడ్జెట్

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి. అబ్బాస్



నవతెలంగాణ-జనగామ

కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్ ఇది పేద, మధ్యతరగతి ప్రజలకు వ్యతిరేకమైన బడ్జెట్ అని, ఇది కార్పోరేట్ శక్తులకు లాభాలు చేకూర్చే విధంగా ఉన్నదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి.అబ్బాస్ అన్నారు. శనివారం సీపీఐ(ఎం) జిల్లా జనరల్ బాడీ సమావేశం జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అధ్యక్షత నిర్వహించగా ఎండి అబ్బాస్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచుకునే విధంగా ఉందని విమర్శించారు. అలాగే వారికి లాభాలుచేకూర్చే విధంగా ఉంది తప్ప ఓట్లువేసిన కోట్లాదిమంది భారతీయులకు ఉపయోగపడే విధంగా లేదన్నారు. ముఖ్యంగా పేదల దగ్గర అత్యధికంగా వసూలు చేసిన జీఎస్టీ బిల్లులు దోచి కార్పొరేట్ శక్తులకు అప్పచెప్తున్నారని అదే సందర్భంగా నిరుద్యోగుల సమస్య పరిష్కరించే విధంగా ధరలు నియంత్రించే విధంగా ఈ బడ్జెట్ లేదన్నారు. దీనితోపాటు ఉపాధి హామీ పథకానికి నిధులు పెద్దగా పెంచలేదన్నారు. రైతులకు ఉపయోగపడే కనీస మద్దతు ఊసే లేదన్నారు. దళిత, గిరిజనులు ఆదివాసులకు రక్షణ లేని బడ్జెట్ గా ఉంది. అన్నారు. ముఖ్యంగా సంపద సృష్టికి మూలమైన సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులకు రక్షణ లేని బడ్జెట్‌గా ఉందన్నారు. విద్యా, వైద్యానికి నిధులు ఆశాజనకంగా లేవు అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను సవరించి ప్రజా ప్రజలకు ఉపయోగపడేలా సవరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పేద మధ్యతరగతి ప్రజలతోపాటు రైతుని కార్మికలోకాన్ని ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఉద్యమాలు, పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

ఈ సమావేశంలో సీపీఐ(ఎం)జిల్లా కార్యవర్గ సభ్యులు రాపర్తిరాజు, ఇర్రి అహల్య, సాంబరాజు యాదగిరి, సింగారపు రమేష్, రాపర్తి సోమయ్య, బొట్ల శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, జోగుప్రకాష్, సుంచు విజేందర్, బుఖ్య చందునాయక్, బోడ నరేందర్, పోత్కనూరి ఉపేందర్, ఎండి.షబానా, మునిగల రమేష్, కొడపాక యాకయ్య, చిట్యాల సోమన్న, మండల కార్యదర్శులు గంగాపురం మహేందర్, మాచర్ల సారయ్య, సాదం రమేష్, బొడ్డు కరుణాకర్, ఇంటి వెంకట్ రెడ్డి, గుండెబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

బైపాస్ రోడ్డుపై అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించి ప్రజలకు సహకరించాలి

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బోడ నరేందర్

నవతెలంగాణ-జనగామ

జనగామ పట్టణంలోని ఇందిరమ్మ ఇండ్ల వద్ద నిర్మిస్తున్న బైపాస్ రోడ్డుపై అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించి ప్రజలకు సహకరించాలని సీపీఐ(ఎం) జనగామ మండల కార్యదర్శి బోడ నరేందర్ డిమాండ్ చేశారు. బాణపురం అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మాణ స్థలంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం 9వ రోజు బోడ నరేందర్ ప్రారంభించారు. ఈ దీక్షలో గురుజాల లక్ష్మీ నరసింహారెడ్డి, మారబోయిన మల్లయ్య, సిద్దిరాల ఉపేందర్, ఎండి.మున్నీర్, భక్తుల అరుణ, బండ మంజుల, మేడ నాగమణి, సంఘ భక్తుల కోటయ్య, గుండె రేణుక తదితరులు కూర్చున్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ రిజ్వానాబాషా షేక్ కు అందజేశారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ ఏసిరెడ్డి నగర్, ఇందిరమ్మ కాలనీ, డబల్ బెడ్‌రూమ్ కాలనీ, మూడోవిడత ఇందిరమ్మ కాలనీ, ఎల్లముల, పెంబర్తి,సిద్ధంకి,పెదరాంచర్ల, చౌదర్పల్లి, శ్రీనివాస్పురం, పోచన్నపేట మండలంకు చెందిన పలు గ్రామాల ప్రజలు ఈ దారివెంట వెళతారన్నారు.



అండర్ క్రాస్ బ్రిడ్జి నిర్మాణం చేయకుండా హైవే రింగ్ రోడ్డు నిర్మాణం చేపట్టడం ద్వారా ప్రజలకు అనేక కష్టాలు వాటిల్లుతాయన్నారు. ఈ విషయాన్ని గమనించి అధికారులు ప్రజాప్రతినిధులు అందరు క్రాస్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ పాల్గొన్నారు.

సిద్దార్థ పాఠశాలలో మాక్ అసెంబ్లీ విజయవంతం




నవతెలంగాణ-పాలకుర్తి

అసెంబ్లీ సమావేశాలను తలపించేలా మండల కేంద్రంలో గల సిద్దార్థ పాఠశాలలో మాక్ అసెంబ్లీని నిర్వహించారు. శనివారం నిర్వహించిన ప్రత్యేక మాక్ అసెంబ్లీ కార్యక్రమంలో విద్యార్థులే ప్రజాప్రతినిధులుగా బాధ్యతలను నిర్వర్తిస్తూ సమస్యలపై చర్చించారు. సిద్దార్థ పాఠశాల ప్రిన్సిపాల్ జక్కుల రవీందర్, కరస్పాండెంట్ జక్కుల ఊర్మిళ ఆధ్వర్యంలో 9వ తరగతి విద్యార్థులు నిర్వహించిన మాక్ అసెంబ్లీ కార్యక్రమంలో గవర్నర్‌గా పి.శివప్రసాద్, సీఎంగా కె.అఖిల్, స్పీకర్ గా ఆర్.హర్షిణి, డిప్యూటీ సీఎంగా ఎల్.సుప్రియ, ప్రధాన ప్రతిపక్ష నేతలుగా అభినయ్, వేణు, వివేక్, కె.యశ్వంత్‌లు వ్యవహరించారు. వివిధ పార్టీలకు చెందిన నాయకుల వేషధారణలో విద్యార్థులు అలరించారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జక్కుల రవీందర్ మాట్లాడుతూ అచ్చం నిజమైన నాయకుల్లా మాట్లాడుతూ వివిధ అంశాలపై మాక్ అసెంబ్లీ వేదికగా చర్చించడం అభినందనీయమన్నారు. అసెంబ్లీ సమావేశాల తరహాలో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య జరిగిన వాద ప్రతివాదాలు తరహాలో మాక్ అసెంబ్లీ నిర్వహించడంతో చూపరులను కట్టిపడేసాయన్నారు. లెక్కలతో సహా వారు మాట్లాడిన తీరు ప్రతిఒక్కరినీ మంత్రముగ్దులను చేసిందని తెలిపారు. నేటి బాలలే రేపటి నాయకులు అన్న చందంగా కార్యక్రమం ఆద్యాంతం విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారని తెలిపారు. మాక్ అసెంబ్లీ నిర్వహించేందుకు విద్యార్థిని విద్యార్థులను రాజకీయ నాయకులుగా తయారుచేసి శిక్షణ ఇచ్చిన సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు బి.వెంకట సోమల్లు, ఉపాధ్యాయులను, సిబ్బందిని అభినందించారు.

రాజకుమార్ కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-నర్మెట్ట

నర్మెట్ట మండలం సంగడి తండ గ్రామనికి చెందిన సునావాత్ రాజకుమార్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు శుక్రవారం రాత్రి జరిగిన బైక్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు వారిని హుటాహుటిన హైదరబాద్ లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్చి చికిత్స చేయిస్తున్న విషయం తెలుసుకొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్ కుమార్ ఆసుపత్రికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు.

ఈ కార్యక్ర మంలో నర్మెట మండల అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీనారాయణ, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు చెవుల పరశురాములు, నర్మెట మండల ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి బాలచందర్, జనగామ జిల్లా మాజీ కార్యదర్శి, మాజీ ఎంపీపీ భూక్య జయరాం, మచ్చుపహడ గ్రామ అధ్యక్షుడు జడల రమేష్,సునవత్ వెంకట్రాం తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయిలో ప్రజ్ఞోత్సవం



నవతెలంగాణ-నర్మెట్ట

నర్మెట మండలం మండలంలోని ఆగ పేట ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం మండల స్థాయి ఎఫ్ఎల్ ఎన్ ప్రజ్ఞోత్సవ సమావేశానికి ఎస్ ఐ ఎం. నగేష్, మండల విద్యాధికారి మడిపల్లి ఐలయ్య హాజరయ్యారు.ఈ సమావేశం ఉద్దేశించి మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలని ఉద్బోధించారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం, కథలు చెప్పడం, ప్రకతిపై బొమ్మలు గీయడం , పాటలు పాడడం, గణితంలో క్విజ్, నాటకాలు, నత్య పోటీలు వంటి తదితర ఈవెంట్లను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.

ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల హన్మంతాపూర్ విద్యార్థిని ఇట్టబోయిన యశస్వినికి తెలుగు స్టోరీ రైటింగ్ ,రీడింగ్ రెండింటిలో ప్రథమ, ద్వితీయ బహుమతులు వచ్చినందున మిగతా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నందుకు గ్రామస్తులు, తల్లిదండ్రులు, ప్రాథమిక పాఠశాల, హన్మంతాపూర్ ప్రధానోపాధ్యాయుడు దూడల రమేష్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ వి.ఆశలత గైడ్ టీచర్స్ పీ.విద్యావతి, మినలాపురం పవన్ లు అభినందించారు.

భక్త మార్కండేయ జయంతి వేడుకలు



నవతెలంగాణ-పాలకుర్తి

పద్మశాలిల ముద్దుబిడ్డ భక్త మార్కండేయ జయంతి వేడుకలు శనివారం మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భక్త మార్కండేయ జయంతి వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంలో గల పద్మశాలి కమ్యూనిటీ హాల్లో ఆయన చిత్రపటానికి తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మేడారపు సుధాకర్, తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పెనుగొండ రమేష్, పోపా జిల్లా కార్యదర్శి చిదురాల ఎల్లయ్య లు పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కండేయ స్ఫూర్తితో పద్మశాలీలు ఐక్యంగా ఉద్యమించి రాజకీయంగా ఎదగాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పాలకుర్తి పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు చిలకమారి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి చిదురాల మార్కండేయ, పెనుగొండ వెంకటేశ్వర్లు, చిలకమారి సోమేశ్వర్, చిలకమారి శ్రీధర్, కామారపు సునీల్, శివ, చిలకమారి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

జఫర్‌గడ్ : పద్మశాలి కులస్తుల ఇష్ట దైవమైన శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలు శనివారం మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. స్థానిక పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో భాగంగా పద్మశాలీ భవన్ లో శ్రీ భక్త మార్కండేయ చిత్ర పటానికి సంఘం ప్రతినిధులు, పద్మశాలి కులస్తులు పూలమాలలు వేసి భక్తి శ్రద్ధలతో పూజలు జరిపారు. పిల్లాపాపలతో మమ్ముసల్లంగా చూడాలని, ప్రజలంతా సుభిక్షంగా జీవించేలా కరుణించాలని వేడుకున్నారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి, అనుబంధ సంఘాల జిల్లా, మండల ప్రతినిధులు బైరి వెంకటేశ్వర్లు, కన్న సోమశేఖర్, ఈరబత్తిని అంజయ్య, బైరి శ్రీనివాస్, మేక నరసయ్య, రవి,సోమశేఖర్, ఉపేందర్, ఆంజనేయులు, కష్ణ, అంజయ్య, సత్యనారాయణ, మంగళంపల్లి వెంకటేశ్వర్లు, కోమటి దామోదర్, పాము నరసింహారాములు, ఈరబత్తిని విజయ్ కుమార్, బాలాజీ, దుస లక్ష్మణ్, ఈగ గణేష్, చింతల రమేష్ పాల్గొన్నారు.

కేజీకేఎస్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-లింగాలఘనపురం

కల్లుగీత కార్మికుల సమితి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి మండల కేంద్రంలో సంఘం మండల అధ్యక్షులు బస్వగాని మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం కల్లు గీత కార్మికుల సమితి నూతన సంవత్సర క్యాలెండర్ లింగాలఘనపూర్ ఎస్ఐ శ్రావణ్ కుమార్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జొన్నగోని శ్రీనివాస్, బండపల్లి శంకరయ్య, జిల్లా నాయకులు బుర్ర లక్ష్మి నారాయణ, బైరగోని వెంకటయ్య, పరిధుల భాస్కర్, వడ్లకొండ వెంకటేష్, తాటిపాముల శ్రీధర్, బుషిగంపల కంట్లాం, చిలుపూర్ మండల అధ్యక్షులు గణగోని రమేష్, బుషిగంపల సమ్మ య్య, బస్వగాని ఉపేందర్, బస్వగాని విఠల్, బస్వగాని అనిల్, బైరు నర్సింహులు, లింగాలఘనపూర్ సొసైటి అధ్యక్షులు బోయిని స్వామి, బెజ్జం ఆంజనేయులు, ఎడ్ల తిరుపతి, మరగోని సిద్దయ్య గౌడ్, శాగంటి వెంకట్ గౌడ్, వేముల రాజ్‌కుమార్‌గౌడ్, అశోక్‌గౌడ్, నారగోనిలింగామూర్తి, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ సురుగు రాజేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సోనియా గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం

నవతెలంగాణ-పాలకుర్తి

భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియా గాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శనివారం మండల కేంద్రంలో గల రాజీవ్ చౌరస్తాలో బిజెపి శ్రేణులు సోనియా గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. బిజెపి మండల అధ్యక్షుడు మారం రవికుమార్ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్ మాట్లాడుతూ సోనియాగాంధీ పార్లమెంటులోరాష్ట్రపతి ప్రసంగాన్ని ఉద్దేశించి ఓల్డ్ పూర్ లేడీ అని, రాహుల్ గాంధీ వెరీ బోరింగ్,నో కామెంట్ అని వ్యాఖ్యలు చేయడాన్ని ఖండించారు. ఆదివాసి గిరిజనులను అవమానపరిచే విధంగా కాంగ్రెస్ అగ్రనాయకత్వం కుట్రలు చేస్తుందని ఆరోపించారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన న్యాయగాంధీ రాష్ట్రపతికి, దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కమ్మగాని శ్రీకాంత్ గౌడ్, వేల్పుల దేవరాజు,పెనుగొండ సోమేశ్వర్, సమయ చారి, యాదగిరి, వెంకన్న, ఈర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్‌సీ ఫలితాల్లో ప్రతిభను కనబరచాలి



నవతెలంగాణ-పాలకుర్తి

పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు ప్రతిభను కనబరిచి ఉన్నత శిఖరాలకు ఎదగాలని కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీచైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు సూచించారు. మండలంలోని దర్దేపల్లి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు లయన్స్‌క్లబ్ ఆఫ్ పాలకుర్తి ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు మాచర్ల పుల్లయ్యతో కలిసి ఆల్‌ఇన్‌వన్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా రాఘవరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. పది పరీక్షల్లో 100% ఫలితాలు సాధించి పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకురావాలని సూచించారు. దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాలను అందించడం పట్ల హెచ్ఎం డాక్టర్ వెంకటేశం లయన్స్ క్లబ్‌ఆఫ్ పాలకుర్తి బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఝాన్సీరాణి, శ్రీనివాసరావు, ఉప్పలయ్య, సోమయ్య, రజిత తదితరులు పాల్గొన్నారు.


నేటి బీసీ యుద్ధభేరిని జయప్రదం చేయండి



నవతెలంగాణ-లింగాలఘణపురం

నేడు హనుమకొండ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న బీసీ రాజకీయ యుద్ధభేరిని జయప్రదం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్ర వీరస్వామి, కార్యదర్శి గుర్రాల సురేష్ పిలుపునిచ్చారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ నేడు జరగబోయే ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీసీల రాజకీయ యుద్ధభేరి సభకు బీసీలందరూ లక్షలాదిగా పార్టీలకతీతంగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు, బీసీల సమైక్యత చాటి రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని ,రాబోయే స్థానిక సంస్థలఎన్నికలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని, పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశపెట్టి బీసీలకు 50 శాతం రిజర్వేషన్ అమలుచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ సంక్షే మ సంఘం పట్టణ అధ్యక్షులు మారబోయిన శ్రీనివాస్ యాదవ్, కేమిడి సత్యనారాయణ,సందీప్, తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

డీటీగా బాధ్యతలు స్వీకరించిన అనిల్‌బాబు



నవతెలంగాణ-జఫర్‌గడ్

జఫర్‌గడ్ డిప్యూటీ తహసిల్దార్‌గా అనిల్ బాబు శనివారం బాధ్యతలు స్వీకరించారు. జఫర్‌గడ్‌లోనే ఆర్ఐగా పనిచేస్తూ ఉప తహసిల్దారుగా పదోన్నతి పొందడం ఇక్కడే పోస్టింగ్ రావడం పట్ల సంతోషంగా ఉందన్నారు. అదేవిధంగా ఎంఆర్ఐగా బాలరామస్వామి శనివారం బాధ్యతలు స్వీకరించారు.

మండల స్థాయి ప్రజ్ఞోత్సవం-2025

నవతెలంగాణ-తరిగొప్పుల

మండల కేంద్రంలో గల స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో చిన్నారి విద్యార్థుల్లో దాగి ఉన్న సజనాత్మకతను, కళాత్మకతను వెలికి తీయుటకు ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసి మండల స్థాయి ప్రజ్ఞోత్సవం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నెల్లుట్ల జానకి పాల్గొని, మాట్లాడుతూ ప్రజ్ఞోత్సవం వంటి కార్యక్రమాల్లో విద్యార్థులను చదువుపై దృష్టి సారించి ఉన్నత పరిజ్ఞానాన్ని పొందడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు. ప్రజ్ఞోత్సవంలో కథలు, చదవడం, రాయడం, బృంద నృత్యం, సోలో సాంగ్, స్కిట్, స్పెల్ విజార్డ్, క్విజ్, చిత్రలేఖనం మొదలైన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థుల విద్యార్థులకు బహుమతులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గౌడ లక్ష్మీనారాయణ గుడిగంట యాదగిరి, తాళ్ళపల్లి శివ ప్రసాద్ ,శాగ కుమారస్వామి, బత్తుల నరేందర్, నిర్మల రాములు, గంగుల ప్రవీణ్ కుమార్ ,ఆంగోతు సుజాత, శ్రీధర్ రెడ్డి, ఆకుల రాజనరేష్ ,అనిత,సరిత పాలెపు విజయ లిల్లీ మేరీ ,ఆవుల అమర్నాథ్ ,కవిత శ్రీ , తాటికొండ మహాలక్ష్మి, కన్నారపు అనూష, కరుణలు పాల్గొన్నారు.



ఫిబ్రవరి 12న బొడ్రాయి గ్రామ దేవత ద్వితీయ వార్షికోత్సవం

● సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మురళీనాయక్, కమిటీ సభ్యులు




నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణ బొడ్రాయి గ్రామ దేవత ద్వితీయ వార్షికోత్సవం ఫిబ్రవరి 12న నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ తెలిపారు. శనివారం బొడ్రాయి కమిటీ ఆధ్వర్యంలో శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పండితులు నర్సింహామూర్తి బొడ్రాయి ద్వితియ వార్షికోత్సవ వేడుక ముహుర్తాన్ని ఫిబ్రవరి 12 వ తేదీన ఖరారు చేశారు. ఈవిషయాన్ని ఎమ్మెల్యే మురళీనాయక్, కమిటీ సభ్యులు అధికారికంగా ప్రకటిస్తూ మహబూబాబాద్ ప్రజలు భక్తి శ్రద్ధలతో ఫిబ్రవరి 12న ఒక్కరోజు జరిగే బొడ్రాయి గ్రామ దేవత వార్షికోత్సవ వేడుకలో పాల్గొనవలసినదిగా కోరారు. ఉదయం 5గంటలనుండి జలాభిషేకం, స్థల శుద్ధి, గోపూజ, హోమం, బోనాల సమర్పన, బలిపూజ జరుగుతాయని తెలిపారు. కావున మహబూబాబాద్ ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలో పాల్గొనాలని కోరారు. ఈసమవేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, మాజీ వైస్ చైర్మెన్ మార్నేని వెంకన్న, పట్టణ పుర ప్రముఖులు పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, అజయ్ సారథి, మాలే నాగేశ్వర్‌రావు, ఎడ్ల రమేష్, పిల్లి సుధాకర్, ఆకుల హరిప్రసాద్, చిట్యాల జనార్ధన్, శ్యాం, ప్రవీణ్, నిమ్మల శ్రీనివాస్, అనుమాండ్ల వెంకటేశ్వర్లు, సదాశివుడు, గిరిదర్ గుప్తా, ఖలీల్, శంతన్ రామరాజు, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు అండగా నేనున్నా..

● ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్



నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ ఉద్యమకారులకు నేనున్నానని భరోసా ఇచ్చారు మానుకోట ఎమ్మెల్యే భూక్య మురళీ నాయక్. శనివారం తెలంగాణ ఉద్యమకారుడు శంతన్ రామరాజు ఎమ్మెల్యేను కలిసి ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీల విషయంపై మాట్లాడారు. ఈసందర్భంగా మురళీ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తామన్నారు. ఎందరో విద్యార్థులు, మేధావుల బలిదానాల పునాదులపై ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులకు గత ప్రభుత్వం నుండి చీదరింపులు, చీత్కారాలే ఎదురయ్యాయని విచారం వెలిబుచ్చారు. మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరులూదిన మానుకోట గడ్డ ఉద్యమకారులను అన్ని విధాలా ఆదుకునేందుకు ప్రణాళికలు రచిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా 250గజాల జాగతో పాటు ప్రభుత్వ పథకాల్లో పెద్దపీట వేస్తామన్నారు. గత పదేళ్లలో ఉద్యమకారులు ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కాని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాతనే ఉద్యమకారుకారులను గుర్తింపు వచ్చిన విషయాన్ని మరువరాదన్నారు. రాబోయే రోజుల్లో ఇందుకు సంబంధించిన వ్యూహాలను సిద్ధం చేస్తామన్నారు. విలువైన సమయాన్ని, డబ్బును, ఆరోగ్యంతో పాటు ప్రాణాలు పోగొట్టుకున్న ఎందరో ఉద్యమకారులను, ప్రాణత్యాగం చేసిన కుటుంబాలకు ప్రభుత్వ సహాయం ఉంటుందన్నారు. ఏఉద్యమకారుడూ ఆందోళన చెందొద్దని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలన్నారు.

హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి..

సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్.



నవతెలంగాణ-ఇనుగుర్తి

దేశంలో నరేంద్ర మోడీ, బిజెపి ప్రభుత్వం కార్మికుల చట్టాలను కాలరాస్తున్నారని సీఐ టీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలో, ఆల్ హమాలి వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) అనుబంధం మండల సదస్సును శనివారం మండల కేంద్రంలో సీఐటీయూ మండల కార్యదర్శి జల్లే జయరాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ లు పాల్గొని మాట్లాడుతూ. దేశంలో నరేంద్ర మోడీ, బిజెపి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా చేసి కార్మికుల హక్కులను కాలరాస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఆదాని,అంబానీ ఆస్తులు రోజురోజుకు పెరిగి పోతుంటే దేశంలోని ప్రజలకు, కార్మికులకు కనీసం మూడు పూటలా తిండి లేక ఆకలి కేకల అర్థనాదాలతో జీవనాన్ని సాగిస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి కార్మికులకు, రైతులకు నష్టం చేకూర్చే లేబర్ కోడులను రద్దు చేయాలని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, కార్మికులకు కనీస వేతనాల చట్టాన్ని అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసినారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గునిగంటి రాజన్న, మార్తినేని పాపారావు, హమాలీ కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్న, మండల నిర్మాణ బాధ్యులు సమ్మెట రాజమౌళి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గోడిషాల వెంకన్న, స్థానిక నాయకులు ఆవుల వెంకన్న, గంజి సంజీవరెడ్డి, బండి సత్యం, సోమయ్య తదితరులు పాల్గొన్నారు. సదస్సు అనంతరం ఆల్ హమాలి వర్కర్స్ యూనియన్ మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అల్లపు రాములు, కార్యదర్శి మాలి జంపయ్య కోశాధికారి పింగిలి శ్రీను, ఉపాధ్యక్షులు గూగుల్, సహాయ కార్యదర్శులు జెట్టి సూరయ్య, పెంతల బుచ్చయ్య, సలహాదారులుగా మార్క సూరయ్య, పింగిలి ప్రభాకర్‌లను ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా సంగెం యాకయ్య, ఆవుల లింగయ్య, అల్లపు వెంకటయ్య, దేశబోయిన రాజు, సునవత్ చిన్న, రాము, కొనతం పెద్ద నరసయ్య, మామిళ్ళ సోమయ్య కొనతం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలి: సీపీఐ(ఎం)



నవతెలంగాణ-మహబూబాబాద్

మున్సిపాలిటీలో విలీనమైనటువంటి గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నటువంటి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అందించాలని అదేవిధంగా ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు తక్షణమే అమలు చేయాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి బానోతు సీతారాంనాయక్ జిల్లా కమిటీ సభ్యులు దుడ్డేలా రామ్మూర్తిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని బేతేలు 6వ వార్డు సీపీఎం ముఖ్య కార్యకర్తల సమావేశం ఎనుగంటి వెంకన్న అధ్యక్షతన నిర్వహించగా సమావేశానికి పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్, జిల్లా కమిటీ సభ్యులు దుడ్డేలా రామ్మూర్తి హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, స్వతంత్రంగా గ్రామాలుగా ఉన్న గ్రామాలు మున్సిపాలిటీలో విలీనమైన తర్వాత ఎలాంటి ఉపాధి లేక పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు దీన స్థితిలో బతకాల్సి వస్తుందని కావున ప్రభుత్వం పేద మహిళలకు అందిస్తానని చెప్పిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రూ.12 వేలు ఉపాధి హామీ కార్డుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్క మహిళకు అందించాలని అదేవిధంగా మున్సిపాలిటీ విలీన గ్రామాలలో కూడా ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించి ఉపాధి కల్పించాల్సినటువంటి అవసరం ఉందన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ పట్టణ కమిటీ సభ్యులు బానోతు వెంకన్న, పార్టీ ఏరియా కమిటీ సభ్యులు 6వ వార్డు ఇన్‌ఛార్జ్ మహమ్మద్ రజాక్, సీఐటీయూ అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం బేతేలు గౌరవ అధ్యక్షులు యూసుబ్, ఎనుగంటి రామన్న, నరేష్, పూసపాటి రమేష్, ఎడబోయిన శ్రీను, ఎల్లయ్య, నవీన్, భాస్కర్, రమేష్, బాబు,రఫీ సీతారాం, బాబుమియా, వెంకన్న, శ్రీను, యాకన్న, జెనీ, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

వెంకయ్య చిత్ర పటానికి నాయకుల నివాళులు



నవతెలంగాణ-గార్ల:

ఇటీవల అనారోగ్యంతో ఎఔతి చెందిన మండలంలోని పినిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోలంపల్లి వెంకయ్య చిత్రపటానికి శనివారం కాంగ్రెస్, సీపీఐ(ఎం) నాయకులు పూల మాలలతో నివాళులర్పించారు. వెంకయ్య కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటామని చెప్పారు. నివాళులర్పించిన వారిలో మాజీ ఎంపీపీ మాళోతు వెంకట్ లాల్, సీనియర్ నాయకులు రావూరి వెంకట్రామయ్య, టి.కృష్ణ గౌడ్, షంషాద్ బేగం, మాజీ ఉప సర్పంచ్ పోలంపల్లి ఎల్లయ్య, భిక్ష పతి, వశ్యా, వై.శ్రీను, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యురాలు కందునూరి కవితా, మండల నాయకులు కందునూరి ఈశ్వర్ లింగం తదితరులు ఉన్నారు.వీరితో పాటు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్, ఇతర పార్టీల నాయకులు పూలమాలలతో నివాళులర్పించారు.

ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధంగా ఉండాలి

● కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్



నవతెలంగాణ-మహబూబాబాద్

రాబోయే గ్రామ పంచాయతీ, స్థానిక సంస్థల ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. శనివారం కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతపై స్థానిక సంస్థల, రెవెన్యూ అదనపు కలెక్టర్‌లు లెనిన్ వత్సల్ టొప్పో, వీరబ్రహ్మచారిలతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలకు త్వరలో నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో ఎంపీటీసీ పరిధి చెక్ చేసుకోవాలని, ఎంపిడీఓలు ఈఅంశంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మండల స్థాయిలో అందుబాటులో ఉన్న సిబ్బంది ఎన్నికల సమయంలో ఏ బాధ్యతలను నిర్వర్తించాలో స్పష్టమైన ప్రణాళిక తయారు చేసుకోవాలన్నారు. ఎన్నికలు వస్తే చేయాల్సిన పనులను మండల పంచాయతీ అధికారి, ఎంపీడీవో కలిసి లిస్ట్ ఔట్ చేసుకోవాలని, ప్రతి పనికి ఒక అధికారికి బాధ్యతలు అప్పగించాలని, అవసరమైన సిబ్బంది, మెటీరియల్ వివరాలు అందించాలని కలెక్టర్ సూచించారు. అసెంబ్లీ ఎన్నికలు, పార్లమెంట్ ఎన్నికలు, స్థానిక సంస్థ ఎన్నికలు వేర్వేరుగా ఉంటాయని, స్థానికత పరిస్థితుల ఆధారంగా పోలింగ్ కేంద్రాలను విభజించాలని, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఎన్నికల వ్యయ పరిశీలనకు అవసరమైన బృందాలు ఏర్పాటు చేసుకుని సన్నద్ధంగా ఉండాలన్నారు. ఈసమావేశంలో డిపిఓ హరిప్రసాద్, జడ్పీ సీఈవో పురుషోత్తం, సిపిఓ సుబ్బారావు, డీఈవో డాక్టర్ రవీందర్‌రెడ్డి, మాస్టర్ ట్రైనర్ రాములు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

రైల్వే అండర్ పాసులను వినియోగంలోకి తీసుకురావాలి



● అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే మురళీనాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలో రైల్వే శాఖ మూడో లైన్ నిర్మాణంలో భాగంగా పట్టణం మధ్యలో ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జిని మూసి వేయడంతో రైల్వే గేట్‌పై ట్రాఫిక్ సమస్య పరిష్కరించేందుకుగాను రైల్వే అండర్ పాసులను వినియోగంలోకి తీసుకురావాలని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ అధికారులను ఆదేశించారు మహబూబాబాద్ పట్టణంలోని రహదారిలో ఉన్న అండర్ పాస్ సిగ్నల్ కాలనీ వద్ద ఉన్న అండర్ పాస్‌లను ఎమ్మెల్యే పరిశీలించారు. రైల్వే గేటు గంటలు తరబడి వేసి ఉండడం వలన ట్రాఫిక్ సమస్య పెరిగిపోతుందని, కిలోమీటర్ కొద్దీ వాహనాలు నిలిచిపోతున్నాయన్నారు. పట్టణ ప్రజలు చుట్టూ తిరిగి పాత బజార్‌కు కొత్త బజారుకు రాకపోకలు సాగించడం చాలా ఇబ్బందికరంగా మారిందన్నారు. రైల్వే గేట్ వద్ద ట్రాఫిక్ సమస్య ఏర్పడి వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడుతుందన్నారు. వాహన రద్దీ తగ్గించేందుకు రెండువైపులా ఉన్న రైల్వే అండర్ పాస్‌లను మరమత్తు చేయాలని, వినియోగంలోకి తీసుకురావాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో నాయకులు సొంతం రామరాజు, ఖలీల్, వెంకన్న, పద్మం ప్రవీణ్, అజయ్ సారథి, చింతకుంట్ల వెంకన్న, నాంచారి దాసు, సురేష్, వేణు వెంకన్న, దిలీప్‌లు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం

● జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ యాదవ్

● జీఎంపీఎస్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



నవతెలంగాణ-పెద్దవంగర:

గొల్లకురుమలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని గొర్రెల, మేకల పెంపకందారు సంఘం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ యాదవ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన ప్రభుత్వం ప్రశ్నించే గొంతులో నొక్కి ఎందుకు కుట్ర చేస్తున్నదని విమర్శించారు. గత ప్రభుత్వం గొల్ల కురుమలకు మోసం చేసినట్టే, నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మొండి చేయి చూపించి అప్పులు చేసి డీడీలు చెల్లించిన గొల్ల కురుమలకు డబ్బులు చెల్లించకపోవడం దారుణమన్నారు. గొల్ల కురుమల సంక్షేమం పట్ల ప్రభుత్వానికి స్పష్టమైన విధానం లేకపోవడం గమనార్హం. పశుసంవర్ధ శాఖకు ప్రత్యేక మంత్రి లేకపోవడంతో ముఖ్యమంత్రి దగ్గరే పశుసంపర్ధక శాఖ ఉండడంతో సమస్యలపై కలిసే అవకాశం లేకపోవడంతో గొల్ల కురుమలు సమస్యలను ఎవరికి మొర పెట్టుకోవాలో అర్థం కాని పరిస్థితిలో ఉన్నామని తెలిపారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి గొల్ల కురుమల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. యాదవులు ఐక్యంగా ఉంటూ, అన్ని రంగాలలో రాణించాలని, త్వరలో నిర్వహించే స్థానిక సంస్థల ఎన్నికలలో ముందుకు సాగాలన్నారు. ఈకార్యక్రమంలో గొర్రెలు మేకల పెంపకం దారుల మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్మనబోయిన యాకయ్య, సంఘం మండల అధ్యక్షుడు కేశబోయిన మల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి కందుల బుచ్చన్న, ఉపాధ్యక్షులు కందుల శ్రీశైలం, కోశాధికారి కుమ్మరి రామ్మూర్తి, ముఖ్య సలహాదారులు కసరబోయిన కుమారస్వామి, కూకట్ల వీరన్న, ఎరసాని రామ్మూర్తి, ఆవుల మహేష్, బారీ విక్రమ్, సలహాదారులు నిమ్మల వీరన్న, ఊడుగుల రమేష్, కందుల యాకరాజు, పల్లె కొమురయ్య, ఉడుత వెంకన్న, గజ్జి వేణు, సోమయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

లింగమంతుల జాతరకు తరలిన పూజారులు..

● బైకాని పూజారులకు గుర్తింపు తెస్తాం..

● నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఝాన్సీరాజేందర్ రెడ్డి



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

గొల్ల కురుమల ఆరాధ్య దైవం లింగమంతుల జాతరకు ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన దేవర పెట్టెను పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూర్ మండలం చీకటాయపాలెం గ్రామానికి చెందిన తెర చీరల బైకాని పూజారులు, తండు వంశస్థులు దేవరపెట్టెను తీసుకెళ్లడం గర్వకారణమని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం గ్రామంలోని పూజారులు దేవరపెట్టేను తీసుకువెళ్లే పూజా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు, పెద్దగట్టు జాతర ఇక్కడి పూజారులతో మొదలు కావడం తరతరాలుగా నడుస్తున్న తండు వంశస్తులకు గుర్తింపు తీసుకొస్తామని, ఇంతటి పురాతన చరిత్ర కలిగిన చీకటాయపాలెం గ్రామ తండు వంశస్తులకు రాబోయే రోజులలో ఎమ్మెల్యే అండదండతో తగిన గుర్తింపు తెచ్చి ఆకుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు ఈసందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొని యాత్రను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు చెవిటి సధాకర్, తండా రవియాదవ్, పెదగాని సోమయ్య, తండా హరీష్, తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో విద్యారంగానికి 30 శాతం కేటాయించాలి

● ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యుడు భూక్యా రాజేష్



నవతెలంగాణ-బయ్యారం:

కేంద్ర బడ్జెట్ లో విద్యా రంగానికి 30 శాతం బడ్జెట్ కేటాయించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యుడు భూక్య రాజేష్ అన్నారు. శనివారం మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ దేశంలో విద్యార్థులకు సరైన విద్య, వసతి గృహాలలో నాణ్యమైన ఆహారం దొరికే పరిస్థితి లేదని, ఆర్థిక నిధులలో కేవలం 6 శాతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యాశాఖకు కేటాయించి విద్యార్థులకు తీరని అన్యాయం చేస్తూ చదువుకునే వారిని విద్యకు దూరం చేసే కుట్రని చేస్తున్నాయని మండిపడ్డారు. విద్యాశాఖకు కనీసం 30శాతం నిధులను కేటాయించకపోతే సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా, దేశ వ్యాప్తంగా దశల వారీగా రాజీలేని పోరాటాలు చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచే వరకు ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వంశీ, నాయకులు గోపి, రాజ్ కుమార్, మురళి ప్రశాంత్, సురేష్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

● నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి



నవతెలంగాణ-పెద్దవంగర:

త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలని పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం తొర్రూరు పార్టీ కార్యాలయంలో బీసీ తండా, ఎల్‌బీతండా, చిన్నవంగర గ్రామాల్లోని నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నాయకులు నిత్యం ప్రజల్లోనే ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను తెలుసుకుని, పరిష్కారానికి తమ దృష్టికి తీసుకురావాలన్నారు.ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలన్నారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు. నాయకులంతా సమన్వయంతో పని చేస్తూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం అహర్నిశలుగా పని చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, ఉపాధ్యక్షుడు రంగు మురళీగౌడ్, ప్రధాన కార్యదర్శి పాడిశెట్టి సైదులు గౌడ్, మండల ఇన్‌ఛార్జ్ విజయ్‌పాల్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు బీసు హరికృష్ణ గౌడ్, పాకనాటి రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుర్ర శ్రీనివాస్ గౌడ్ సేవలు అభినందనీయం



నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

మహబూబాద్ జిల్లా గోపా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ గౌడ్ సేవలు అభినందనీయమని జిల్లా పరిషత్ సెకండరీ ఉన్నత పాఠశాల కంటాయపాలెం ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు కొండం జనార్ధన్ అన్నారు. శ్రీనివాస్ గౌడ్ గోల్డెన్ జూబ్లీ 50 సంవత్సరాలు పుట్టినరోజు సందర్భంగా కంటాయపాలెం ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివే విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో గోపా డివిజన్ అధ్యక్షులు తాళ్లపల్లి రమేష్ గౌడ్, మండల అధ్యక్షులు రాయ్‌పేల్లి యాకయ్యగౌడ్‌తో కలిసి వారు కుర్ర శ్రీనివాస్ గౌడ్ పిల్లలకు పరీక్షా సామాగ్రిని పంపిణీ చేశారు ఈ సందర్భంగా 50వ జన్మదిన జరుపుకుంటున్న కుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని మంచి గ్రేడ్ సంపాదించాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల యొక్క గౌరవాన్ని కాపాడాలన్నారు.. ఈకార్యక్రమంలో అధ్యక్షులు ధీకొండ శ్రీనివాస్‌గౌడ్, కౌండిన్య సంఘ ప్రధాన కార్యదర్శి కుంభం మహేష్ గౌడ్, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అసోసియేషన్ అధ్యక్షులు చీకటి అశోక్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి గుర్రం వెంకన్న గౌడ్, కోశాధికారి రావుల శోభన్ బాబు గౌడ్, కంఠమహేశ్వర సంఘ గౌరవ అధ్యక్షులు రావుల యాదగిరిగౌడ్, ఉపాధ్యాయులు శనిగరం వీరస్వామి, పి.వెంకటేశ్వర్లు, యాదవరెడ్డి, ఎ.జ్యోతి, కె.జ్యోతి, కొల్లూరి అశోక్, సుధాకర్, రెహమాన్, మద్ది లింగమూర్తి, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

● నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి



నవతెలంగాణ-తొర్రూరు

పాలకుర్తి నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అయ్యేందుకు ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త అంకిత భావంతో కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ అనుమాండ్ల ఝాన్సీరాజేందర్‌రెడ్డి అన్నారు. శనివారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పాలకుర్తి నియోజకవర్గం పెద్దవంగర మండలంలోని ఎల్‌బితండా, బీసీ తండా, చిన్నవంగర గ్రామాల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం ప్రతి నాయకుడు, కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ప్రజల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. నాయకత్వం అంటే పదవులు కాదని, బాధ్యత అని గుర్తు చేశారు. ప్రతి కార్యకర్త పార్టీ కోసం పనిచేసే విధంగా సత్సంకల్పంతో ముందుకు వెళ్లాలన్నారు. ప్రతి నాయకుడు పార్టీ బలోపేతం కోసం సమిష్టిగా కృషి చేస్తే మాత్రమే విజయాలు సాధ్యమవుతాయని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో నీటి కొరత లేకుండా జాగ్రత్త పడాలి

● డీఎల్‌పీవో కనకదుర్గ



నవతెలంగాణ -మరిపెడ

రానున్న ఎండాకాలంలో గ్రామాలలో మంచినీటి సమస్య రాకుండా జాగ్రత్త పడాలని మహబూబాబాద్ డీఎల్‌పీవో మరిపెడ ఇన్‌ఛార్జ్ ఎంపీడీవో డి.కనకదుర్గ అన్నారు. శనివారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు మీగ్రామాలలో ఉన్న మంచినీటి లీకేజీలు లేకుండా చేయాలన్నారు. అంతేగాక గ్రామంలో బోర్లు, బావులు, మోటార్లు రిపేర్లు చేసుకొని ప్రజలకు త్రాగునీటి కొరత లేకుండా జాగ్రత్త పడాలన్నారు. అంతేగాక 18 సంవత్సరాలు దాటిన వారు ఉంటే ఓటర్ నమోదు చేయాలని, వచ్చే గ్రామపంచాయతీ ఎన్నికల్లో వారికి ఓటు హక్కు కలిగే విధంగా ఆయా వార్డులలో వారి పేర్లు నమోదయ్యే విధంగా చూడాలన్నారు. అంతేగాక మార్చి లోపు ఇంటి పన్ను, నల్ల పన్నులు వసూలు చేయాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని ఈసందర్భంగా ఆమె గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీఓ ధరావత్ సోమ్లానాయక్, గ్రిడ్ ఏఈ జి.అవినాష్‌రెడ్డి, ఇంట్రా ఏఇ హతీరామ్, పంచాయతీ కార్యదర్శులు, మిషన్ భగీరథ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

బాలల హక్కులను పరిరక్షించాలి

● వైద్యాధికారి మురళీధర్



నవతెలంగాణ-తొర్రూరు

బాలల హక్కులను ప్రతి ఒక్కరూ పరిరక్షించాల్సిన అవసరం ఉందని జిల్లా వైద్యాధికారి గుండాల మురళీ ధర్ అన్నారు. చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం ఆధ్వర్యంలో శనివారం డివిజన్ కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో 'బాలల భద్రత- సామాజిక బాధ్యత' అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఫోరం జిల్లా అధ్యక్షులు దొనికెన కుమారస్వామి అధ్యక్షత వహించగా తస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు అనుమాండ్ల దేవేందర్ రెడ్డి తో కలిసి డీఎంహెచ్‌వో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలలతో పని చేయించకుండా వారు చదువుకునేలా ప్రోత్సహించాలన్నారు. బాల్యవివాహాలు, మానవ అక్రమ రవాణా అరికట్టేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు అనుమాండ్ల దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ బాలలకు ఉజ్వల భవిష్యత్తు కల్పించడం మనందరి బాధ్యత అన్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా బాలలు కార్మికులుగా మారుతున్నారని, అటువంటి వారిని గుర్తించి పాఠశాలల్లో చేర్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బాలకార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు ముత్తినేని జయప్రకాష్, మండల అధ్యక్షుడు తాళ్లపల్లి రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్..

● లక్ష డప్పులు వేల గొంతుకలు విజయవంతం చేయాలి


● రాష్ట్ర కో-ఆర్డినేటర్ యాసారపు రాంబాబు



నవతెలంగాణ-పెద్దవంగర:

లక్ష డప్పులు, వేల గొంతుకలు కార్యక్రమంలో భాగంగా ఈనెల 7న జరిగే చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలని ప్రోగ్రాం స్టేట్ కో-ఆర్డినేటర్ యాసారపు రాంబాబు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో లక్ష డప్పులు, వేల గొంతుకలు కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ ఆశయం నెరవేర్చుటకు మాదిగ ఉప కులాలు, మాదిగలు ఐక్యమత్యంగా లక్ష డప్పులు వేయి గొంతులు కార్యక్రమానికి మాదిగలు భారీ ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షుడు ఈదురు యాకయ్య మాదిగ, ఎంఈఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఐలయ్య, సోమారపు ఐలయ్య మాదిగ, రావిచెట్టు ఉపేందర్ మాదిగ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ధర్మారపు నాగన్న, గద్దల శ్రీకాంత్ మాదిగ, గణపురం అనిల్ మాదిగ, చిలక భిక్షపతి మాదిగ, మోహన్ మాదిగ, గోపి కుమార్ మాదిగ, దంతాలపల్లి జనార్ధన్ మాదిగ, బబ్బులు, శ్రీకాంత్, జలగం శ్రీను, జలగం మొహమ్మద్, సైదులు, వెంకన్న మాదిగ, పరుశురాం, సుంకరి ఎల్లయ్య మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో హరిప్రసాద్‌ను కలిసిన యూత్ నాయకులు



నవతెలంగాణ- ఇనుగుర్తి

ఇనుగుర్తి మండల ఇన్‌ఛార్జ్ ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన హరి ప్రసాద్‌ను శనివారం మండల కేంద్రంలోని మల్లి కార్జున స్వామి యూత్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. వారికి నూతన మండల కేంద్రానికి ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించినందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈనెల13, 14న మండల కేంద్రంలో యాదవులు జరుపుకునే శ్రీ లింగమంతుల స్వామి జాతరకు ఆహ్వానం పలికారు. ఈకార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు వల్లముల రాజేందర్, గట్టిగొర్ల సందీప్, గాడుదుల వీరన్న, వల్లముల హనుమంత్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

జయశంకర్ భూపాలపల్లి-ములుగు

ఆదివారం ఫిబ్రవరి 2, 2025

www.navatelangana.com

యుద్ధభేరి గోడ పత్రిక ఆవిష్కరణ

నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం



బీసీలకు రాజకీయ పార్టీలు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పించేలా ఐక్యంగా ఉద్యమించాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం భూపాలపల్లి జిల్లా ఇంచార్జి విజయగిరి సమ్మయ్య అన్నారు. శనివారం కాటారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో హలో.. బీసీ చలో వరంగల్ పోస్టర్ ఆవిష్కరణ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, బిసిల రక్షణ కోసం అట్రాసిటీ చట్టాన్ని తేవాలని, బిసి విద్యార్థులకు పూర్తి పీజీ రీ-ఎంబర్స్మెంట్ చెల్లించాలని కోరారు. కులవత్తులను పరిశ్రమలుగా గుర్తించి,బిసి పేదలకు ప్రభుత్వ భూములు పంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ బిసి సంఘం భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు, బీసీ ఇంటర్నేషనల్ ఫోరం జిల్లా అధ్యక్షులు పెండ్యాల సంపత్, బీసీ సంఘాల నాయకులు డబ్బేడ్ రాజేష్,అందే భాస్కర్, సీమల రాజు, కొట్టే సతీష్, మాచర్ల రాజేందర్, కొట్టే ప్రభాకర్, బోయిని రాజయ్య, శంకర్‌గౌడ్, అంగజాల అశోక్, లక్ష్మణ్‌గౌడ్ ,పసుల మొగిలి, భద్రపు సమ్మయ్య, అడిగెల వెంకటరాజంగౌడ్, బాలయ్య, కోయిల రాజయ్య పాల్గొన్నారు.



'పుల్లా' కుటుంబ సభ్యులు డప్పుల పంపిణీ

నవతెలంగాణ-చిట్యాల

ఈ నెల 7న జరిగే లక్ష డప్పులు వేల గొంతులు కార్యక్రమంలో ప్రతి గ్రామగ్రామాన దళిత జాతి ముద్దు బిడ్డలు ప్రతి ఒక్కరు హాజరు కావాలని సినీగేయ రచయిత మిట్టపల్లి సురేందర్ పిలుపునిచ్చారు. శనివారం చిట్యాల మండల కేంద్రంలో పుల్లా కుటుంబ సభ్యులు రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ సంజీవ్ రావు, అల్ ఇండియా యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ పుల్ల శ్రీనివాస్ కేయూ వరంగల్ ఆధ్వర్యంలో మాదిగలకు డప్పులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పుల్లా కుటుంబ సభ్యులు పుల్ల కొమురయ్య, కాకతీయ యూనివర్సిటీ పిహెచ్‌డి పుల్లా కుమార్, పుల్లా శోభన్‌కుమార్, పుల్లా వర్షిత్, పుల్లా సతీష్ కుమార్, పుల్లా మల్లయ్య పుల్లా రవితేజ, పుల్లా శైలందర్, హై కోర్ట్ అడ్వకేట్ ఎంవీ గుణ, ఎమ్మార్పీయిస్ రాష్ట్ర నాయకులు పుట్ట బిక్షపతి, నేరెళ్ల ఓదెలు,ఎబిఎస్‌ఎఫ్ అధ్యక్షులు గోల్కొండ సురేష్, మాసు రమేష్, పాల శంకర్, మున్నూరు కాపు సంఘం కరీంనగర్ జిల్లా నాయకులు ఆడువాల తిరుపతిపటేల్, గుర్రపు రాజేందర్, రాజమోగిళి డప్పు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్ల : కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రేణికుంట్ల శంకర్ మాదిగ, టేకుమట్ల మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మాదిగ ఆధ్వర్యంలో లక్ష డప్పులు, వేల గొంతుల కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టేకుమట్ల మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు సంగి రవి 50 డప్పులను బహుకరించారు. అనంతరం సంగి రవిని సన్మానించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భూపాలపల్లి జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ ఇంచార్జ్ అంబాల చంద్రమౌళి మాదిగ హాజరయ్యారు.కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మంద తిరుపతి, సంపత్, కన్నూరి సారయ్య, రాజయ్య, ఇల్లందుల శంకర్, కిష్టయ్య, పాల్గొన్నారు.

విద్యార్థులకు దస్లీ పట్టుపై అవగాహన

నవతెలంగాణ-మహాదేవపూర్

మహదేవపూర్ జెడ్‌పిఎస్‌స్ బాయ్స్ పాఠశాల ఉపాధ్యాయులు బి. ప్రభాకర్‌రెడ్డి, బి. తిరుపతిరెడ్డిల ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులను ఫీల్డ్ ట్రిప్‌కు తీసుకొని వెళ్లారు. ఈ సందర్భంగా దశలి టస్సర్ పట్టు కకూన్‌ల నుండి రీలింగ్, కండెలు చేయడం, మగ్గంపై నేయడం, రంగులు అద్దడం, బట్టలు తయారు చేయడం మార్కెట్ సంబందించిన అన్ని విషయాలు విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవం ద్వారా కలిగించడం కోసం స్థానిక టస్సర్ కాలనీలోని పట్టు చీరలు నేసే మగ్గాలు సందర్శించి అవగాహన కల్పించారు. చేనేత కార్మికులు విద్యార్థులకు అవగాహన కల్పించారు

అక్రమ నిర్మాణాలపై చర్యలు

నవతెలంగాణ-మల్హర్ రావు/కాటారం

కాటారం మండలంలోని గంగారం ఎక్స్ రోడ్డువద్ద అనుమతులు లేకుండా కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటున్నట్లుగా పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలు చేపడుతున్న వారికి ఎంపీఓ ఆదేశాల మేరకు గతంలో నోటీసులు జారీ చేయడంతో పాటు నిర్మాణ సామాగ్రి సీజ్ చేసినట్లుగా తెలిపారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పంచాయతీ కార్యదర్శుల బృందం అక్రమ నిర్మాణాలను నిలిపివేసి నిర్మాణదారులకు అవగాహన కల్పించినట్లుగా పేర్కొన్నారు. నిర్మాణాల ఎదుట హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశామని అక్రమంగా నిర్మిస్తున్న భవనాలకు గ్రామ పంచాయతీ నుంచి ఎలాంటి ఇంటి నంబర్లు కేటాయించలేదని పంచాయతీ కార్యదర్శి తెలిపారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలి

ఎస్సై రేఖ అశోక్

నవతెలంగాణ-గణపురం



పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని ఎస్సై రేఖ అశోక్ అన్నారు. తెలంగాణ, నేషనల్ గ్రీన్ కార్ప్స్ కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం దేసు సతీష్ కుమార్ ఆధ్వర్యంలో తడి నేలల పరిరక్షణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సై అవగాహన ర్యాలీని ప్రారంభించారు. విద్యార్థులు ప్లకార్డులు పట్టుకొని ఇంటింటా మొక్కలు నాటండి.. చెట్లను పెంచండి ప్లాస్టిక్ వాడకం నిరోధించండి ఇంధనం, విద్యుత్ వినియోగం తగ్గించండి కాలుష్యం నివారించండి అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ తీశారు. అనంతరం చౌరస్తాలో ఉపాధ్యాయులు, విద్యార్థులంతా కలిసి మానవహారంగా ఏర్పడి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై అశోక్ మాట్లాడుతూ వాతావరణ మార్పుల కారణంగా అనేక ఉపద్రవాలు వస్తున్నాయన్నారు. వాతావరణ సమతుల్యత దెబ్బతినడంతో ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తున్నట్టు తెలిపారు. పర్యావరణాన్ని నాశనం చేయడం వల్ల విపత్తులను చవిచూడాల్సి వస్తున్నదని తెలిపారు. హెచ్ఎం దేసు సతీష్ కుమార్ మాట్లాడుతూ స్వచ్ఛమైన గాలి, నీరు, మంచి ప్రకృతిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించి, మొక్కల పెంపకాన్ని ఉద్యమంగా చేపట్టాలని, నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీపీసీ అధ్యక్షురాలు వెంకట నర్సమ్మ, ఎంపీపీఎస్ హెచ్ఎం దూలం కుమారస్వామి, గ్రీన్ టీచర్ కుమారస్వామి, భరత్ కుమార్, శాకీరాబేగం, రమేష్, శ్రీనివాస్, హేమలత, ముస్తాఖ్, సత్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

గొల్ల కురుమల హామీలను అమలు చేయాలి

జిల్లా నాయకుడు అక్కల బాపు యాదవ్

నవతెలంగాణ-మల్హర్‌రావు



గొల్ల, కురుమలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని గొల్ల,కురుమ భూపాలపల్లి జిల్లా నాయకుడు అక్కల బాపు యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ గొర్రెల మేకల పెంపకదారుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, ప్రతి సొసైటీకి పశు గ్రాసం కోసం 10ఎకరాల భూమిని కేటాయించాలన్నారు. రెండో విడత గొర్రెల పంపిణీ నగదు బదిలీ చేయాలని, పశు వైద్యశాలలో ఖాళీలను గుర్తించి గొల్ల కురుమలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సొసైటీలకు ఎన్నికలు నిర్వహించాలని, గొర్రెలు మేకల పశుగ్రాసం కోసం ప్రతి గ్రామంలో సొసైటీకి పదెకారల భూమి ప్రభుత్వం కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 50ఏండ్లు నిండిన గొల్ల కురుమలకు వృద్ధాప్యపెన్షన్ అందించాలని, ప్రమాదవశాత్తు మరణించిన గొల్లకురుమలకు రూపాయలు రూ.10లక్షలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలన్నారు. యాదవులు ఐక్యతగా ఉంటూ అన్ని రంగాలలో రాణించాలని, త్వరలో నిర్వహించే స్థానిక సంస్థల ఎన్నికలలో ముందుకు సాగాలన్నారు.

కమ్యూనిస్టు పార్టీతోనే సబ్బండ కులాలకు రాజ్యాధికారం

ఇండియా సంయుక్త రాష్ట్రాల కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యదర్శి పగడాల కోదండ, రాష్ట్ర కార్యదర్శి దైద వెంకన్న

నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్



ఇండియా సంయుక్త రాష్ట్రాల కమ్యూనిస్టు పార్టీ ద్వారానే సబండ వర్గాలకు రాజ్యాధికారం సిద్ధిస్తుందని ఇండియా సంయుక్త రాష్ట్రాల జాతీయ కార్యదర్శి పగడాల కోదండ, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి దైద వెంకన్న తెలిపారు. శుక్రవారం భూపాలపల్లి మండలంలోని ఆజంనగర్ గ్రామంలో మారోజు వీరన్న 63వ జయంతి సభ సిపియుఎస్ఐ పార్టీ ములుగు భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వావిలాల లక్ష్మణ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా ఇండియా సంయుక్త రాష్ట్రాల కమ్యూనిస్టు పార్టీ దళిత బహుజన శ్రామిక విముక్తి జాతీయ కార్యదర్శి పగడాల కోదండ,తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి దైద వెంకన్న హాజరయ్యారు. ముందుగా మారోజు వీరన్న చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించి సిపియుఎస్ఐ పార్టీలో అమరులైన 152అమరవీరులను తలుచుకొని అమరవీరులకు జోహార్లు అర్పించి మౌనం పాటించారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి దైద వెంకన్న మాట్లాడుతూ మారోజు వీరన్న చిన్ననాడే ఊరు తిరగబరుతుందని నాటికతో గ్రామ ప్రజలకు ఎంతో పోరాట ఉత్తేజాన్ని నింపుతూ విద్యార్థి యువజన ఉద్యమాలను నడిపారని అన్నారు. ఇండియా విప్లవానికి ఇండియా సిద్ధాంతాన్ని రూపకల్పన చేసి ఆచరించిన అమరశీలి కుల వర్గ జంట జమిలి పోరాటాన్ని భూమార్గం పట్టించి బహుజన కులాలకు స్వయం గౌరవాన్ని పెంపొందించే ఉద్యమాన్ని రూపొందించాలని అన్నారు. ఆచరించడంలో మారోజు వీరన్న ప్రత్యేక చరిత్ర ఉన్నదని ప్రత్యేక తెలంగాణ పోరాటం భౌగోళిక తెలంగాణలో బహుజన రాజ్యం కావాలని నినదించాడని అన్నారు. మారోజు వీరన్న 63వ జయంతి వేడుకలను జనవరి 1నుండి జనవరి 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా జరుపుకున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన రాజ్యాధికార సమైక్య రాష్ట్ర కన్వీనర్ గుడిపల్లి రవి, ఆడజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు రాజక్క, నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి మిద్దె రాములు, వరంగల్ జిల్లా కార్యదర్శి గడ్డం శరత్, సూర్యాపేట జిల్లా కార్యదర్శి భయ్యా వెంకన్న, దళిత బహుజన కూలి రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లాల కన్వీనర్ పిట్టల రాజమౌళి,బహు రూపుల కళామండలి, సుధాకర్, విజయ్, మంజుల,జంగు చందు పాల్గొన్నారు.



మునీర్‌పాషాకు నివాళు లర్పించిన బీఆర్ఎస్

నవతెలంగాణ-చిట్యాల

మండల కేంద్రంలోని మహమ్మద్ మునీర్ పాషా అనారోగ్యంతో మృతి చెందగా ఆయన మృతదేహానికి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్, బీఆర్ఎస్ నాయకులు నివాళ్లర్పించి, బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు తౌటం నవీన్, టౌన్ మాజీ అధ్యక్షులు పాండురాల వీరస్వామి, మాజీ ఎంపీటీసీ పిట్ట సురేష్, ఆరేపల్లి సమ్మయ్య పెరుమల రవీందర్‌గౌడ్, తాటిపల్లి శ్రీనివాస్, ఎలేటి రాజు తదితరులు పాల్గొన్నారు.

కేటీపీపీ బూడిదను ఉచితంగా అందించాలి

నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూర్ కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం 1100మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి నుండి వచ్చే బూడిదను ఇటుక బట్టీలకు ఉచితంగా ఇవ్వాలని బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు నవీన్‌రావు డిమాండ్ చేశారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బూడిద రెండు రకాలుగా వస్తుందని, అది ఫ్లై అష్ దీన్ని సిమెంట్ బ్రిక్స్, రెడీ మిక్సీ, సిమెంట్ తయారీకి వాడుతారన్నారు. పాండ్ యాష్ దీన్ని మట్టి ఇటుక తయారీలో వాడుతారన్నారు. జెన్కో ప్రారంభ దశలో స్థానిక నిరుద్యోగులను చెల్పూర్ హై స్కూల్‌లో జెన్కో యాజమాన్యం ఇచ్చిన హామీని తుంగలో తొక్కి బూడిదను టెండర్ల ద్వారా అమ్ముకుంటుందన్నారు. ఇప్పటికైనా జెన్కో యాజమన్యం బూడిదను ఉచితంగా ఇచ్చి వాతావరణ కాలుష్యాన్ని కాపాడాలని కోరారు.

ఉత్తమ ప్రిన్సిపాల్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ గొల్కొండ భిక్షపతి గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకోని జిల్లా ఉత్తమ ప్రిన్సిపాల్ (బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు)ను కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ అవార్డును అందుకున్నారు. శనివారం ప్రిన్సిపాల్‌ను టీజీఎస్‌డ బ్ల్యూఆర్ ఎస్ ఉపాధ్యాయ, విద్యార్థుల బృందం శనివారం మండల కేంద్రంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాలతీ, శ్రీజ, సునీత, విజయలక్ష్మి, శారదా, రాధిక, వనిత దివ్య సరిత సంజీవయ్య, అమర్, రమేష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
ఆదివారం | ఫిబ్రవరి 02, 2025 | www.navatelangana.com

నేటి బీసీ రాజకీయ యుద్ధభేరిని జయప్రదం చేయాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



నేడు జరిగే బిసి రాజకీయ యుద్ధభేరిని హనుమకొండ ఆర్ట్స్ కాలేజ్ జరిగే ప్రతి బీసీ బిడ్డ కంకణం బద్ధులై బీసీ సభను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బుట్టి శ్యామ్ తెలిపారు బి.సి యువజన అధ్యక్షులు ఏకాంబరం చిరంజీవి అధ్యక్షతన శనివారం హనుకొండ ప్రెస్ క్లబ్ లో జరిగే ప్రెస్ మీట్ సమావేశానికి బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు బుట్టి శ్యామ్ యాదవ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళ నాయకురాలు నాయిని సర్వసతి, ఆకుల విజయ్, బగ్గిరాజు, బొమ్మ రంజిత్, వేముల రాజెష్, రంగు శివ, రోహన్ పాల్గొన్నారు.

శాయంపేట : ఫిబ్రవరి 2న హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బీసీ రాజకీయ గర్జన బహిరంగ సభకు బీసీలు అధిక సంఖ్యలో తరలిరావాలని బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర వ్యవస్థాపక నాయకుడు దామెరకొండ కొమురయ్య ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. బీసీ రాజ్యాధికారం కోసం బీసీలంతా కలిసికట్టుగా తరలివచ్చి బీసీ రాజకీయ గర్జన సభను విజయంతం చేయాలని కోరారు.

ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు

నవతెలంగాణ-శాయంపేట



పద్మశాలీయుల ఆరాధ్య దైవం శివ భక్త మార్కండేయ మహర్షి జయంతి వేడుకలను శనివారం మండల కేంద్రంలోని శ్రీ శివమార్కండేయ ఆలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మార్త రాజ్ కుమార్ అర్చకులు మార్తపపన్ కుమార్ వంగరి సుధీర్లు శ్రీ శివ మార్కండేయ స్వామికి పంచామత అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. స్వామి వారిని గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగించగా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. మండల కేంద్రంలో నిర్వహించిన ఈ వేడుకలకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరుకాగా అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ మూర్కండేయస్వామి ఆలయ అభివద్ధికి తన వంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బాసాని సూర్యప్రకాష్, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజీస్ అడ్వైజరీ మెంబర్ బాసాని చంద్రప్రకాష్, మాజీ సర్పంచ్ కందగట్ల రవి, చేనేత సొసైటిపిఐసీ చైర్మన్ మామిడి శంకర్ంగం, పిఐసీ మెంబర్లు బాసాని లక్ష్మీనారాయణ, రంగు ఆనందం. దాసరి సమ్మయ్య దిడ్డి ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : మండల కేంద్రంలో భక్త మార్కండేయ మహర్షి జయంతి సందర్భంగా, ఆయన చిత్రపటానికి పూలమాలవేసి జయంతి వేడుకలు ఎల్కతుర్తి మండల పద్మశాలీ కుల బాంధవులు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గోలి వివేకానంద స్వామి, వల్లాల వేణుగోపాల్, దాసరి రత్నాకర్, అల్లి శ్రీహరి, ఆడపు వీరస్వామి, ఆడపు బిక్షపతి, గోలి కనకయ్య,అల్లి చంద్రశేఖర్, వల్లాల బాలరాజు, దేవరాజు,దుస్తా సుధాకర్, పోగుల శివ, దాసరి రవీందర్, అల్లి రాజు ,సూరారం గ్రామస్తులువేముల సమ్మయ్య, వేముల శివకుమార్, చింతలపల్లి గ్రామస్తులు సుంకనపల్లి వీర్లింగం, రవీందర్ , మొగిలి, ప్రభాకర్, కోమాకుల కుమార్, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : పద్మశాలీ కులదైవం భక్త మార్కండేయ జయంతిని పురస్కరించుకొని ఆత్మకూరు మండల కేంద్రంలోని పద్మశాలి మార్కండేయ సేవాసమితి ఆధ్వర్యంలో మార్కండేయ జయంతి వేడుకలను కన్నుల పండువగా జరుపుకున్నారు. శనివారం పద్మశాలి సేవా భవనంలో వేద బ్రాహ్మణులచే మంత్రోచ్ఛరణల మధ్య భక్త మార్కండేయుని ఆహ్వానించి ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం భక్త మార్కండేయ శోభయాత్ర ఘనంగా నిర్వహించారు .

ఈ కార్యక్రమం లో రాష్ట్ర కమిటీ దుబాసి శివశంకర్, జిల్లా అధ్యక్షులు డాక్టర్ చందా మల్లయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పాశుకంటి రాజేందర్, జిల్లా యూత్ అధ్యక్షులు బిల్లా యాదగిరి, మండల పద్మశాలి అధ్యక్షులు వెల్దే వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి న్యాతని ప్రవీణ్, మండల ఉపాధ్యక్షులు పాపని రవీందర్, చిమ్మని దేవరాజ్, మండల కోశాధికారి వడ్డేపల్లి ప్రసాద్,యూత్ అధ్యక్షులు మార్త రంజిత్, పద్మశాలి గ్రామ కులస్తుల అధ్యక్షులు వడ్డేపల్లి వేణు, గ్రామ ప్రధాన కార్యదర్శి మార్తా కేదారి, ఉపాధ్యక్షులు జాగిలపు శంకర్,కుల సంఘ పెద్దలు చిందం నరేందర్, పాపని రవీందర్, వెంగలదాసు వెంకట్ నర్సు, వెల్దే లక్ష్మణ్ అల్వాల రవి, కొంపెల్లి రవీందర్, వెలిదె అయోధ్య, మార్త కిషోర్, వెల్దె లక్ష్మణ్ , వెల్దే సుదర్శన్,వెల్దే కపిల్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూర్ మండలంలోని నీరుకుళ్ళ గ్రామానికి చెందిన పెటీక సంఘం అధ్యక్షులు బుద్దె రాంబాబు ఇటీవల తన వ్యవసాయం పనులకు వెళ్లి సాయంత్రం ఎడ్ల బండి పై వరి ధాన్యం ఇంటికి తరలించు క్రమంలో ప్రమాదావశత్తు ఎడ్ల బండి నుండి క్రింద మతి చెందారు. శనివారం పెటీక సంఘం పెద్దలు రాంబాబు కుటుంబాన్ని పరామర్శించి వారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆర్థిక సహాయంగా పదివేలు అందించారు. ఈకార్యక్రమంలో పెటీక సంఘం గౌరవ అధ్యక్షులు రాజు, ఈశ్వరయ్య ఉపాధ్యక్షులు పత్తిపాక చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి వక్కల రాజు, కార్యదర్శి రాజు,అంకతి రాజు, కీత రాజు, శివ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



కార్మికశాఖ సంక్షేమ పథకాలు మంజూరయ్యేది ఎన్నడూ?

- గత ఆరు నెలలుగా ఎదురుచూస్తున్న లబ్ధిదారులు
- వెబ్ సైట్ కారణమంటున్న అధికారులు

నవతెలంగాణ పాలకుర్తి రూరల్

తెలంగాణ రాష్ట్ర కార్మికశాఖ ద్వారా కార్మికులుగా నమోదు చేసుకున్న వారికి(గుర్తింపు)లేబర్ కార్డు అందిస్తున్నారు. లేబర్ కార్డు పొందిన అర్హత గల కార్మికులకు ప్రసూతి, ప్రయోజన పథకం, మ్యారేజ్ గిఫ్ట్ లాంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తుంది ప్రభుత్వము. ఆగస్టు ,సెప్టెంబర్, అక్టోబర్ వరకు కార్మికశాఖ వెబ్‌సైటుపనిచేయ లేదు. ఆ తరువాత కొత్తలేబర్ కార్డుల మంజూరి, కార్డు ల రెన్యువల్ చేయుటకు కొరకు పనిచేస్తున్నాయిని కార్మికులు అంటున్నారు. మ్యారేజ్, బర్త్ గిఫ్ట్ లాంటి పథకాలు మాత్రం ఆగి పోయినాయి అని వారు తెలుపుతున్నారు. ఆగస్టు 17 నుండి సెప్టెంబరు 10 వరకు పెట్టిన దరఖాస్తులు మరియు రిజిస్ట్రేషన్ చేసుకున్న లేబర్ కార్డులు కూడా రద్దు ఆయినాయని అధికారులు చెబుతున్నారు. క్లైంములు మళ్లీ దరఖాస్తు చేద్దామంటే దరఖాస్తుకు సంబంధించిన డేటు ఎక్స్ ప్రే అయిపోవడం వల్ల మళ్లీ రిజిస్ట్రేషన్ కావడం లేదు. రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు ప్రభుత్వం ప్రత్యేకంగా సమయం కేటాయించవలసి ఉంటుంది. సరియైన సమయములో రిజిస్ట్రేషన్ చేసుకున్నను అప్లికేషన్ రద్దు కావడం వల్ల కార్మికులు ఆవేదన చెందుతున్నారు.

సంవత్సర కాలంగా క్లేములు పరిష్కారం కావడం లేదు : ఎడ్ల బిక్షపతి , తెలంగాణ బిల్డింగ్ కంట్రక్షన్ మరియు ఇతర నిర్మాణ రంగ యూనియన్ (సిఐటియు)మండల కమిటీ ప్రెసిడెంట్, పాలకుర్తి



గత కొన్ని నెలల కాలంగా లేబర్ ఆఫీస్ వెబ్ సైట్ సరీగా పనిచేయడం లేదు. 2022 లో అప్లై చేసిన క్లేము కూడా ఇంతవరకు మంజూరు కాలేదు. ఎప్పటికప్పుడు క్లేములు మంజూరి చేస్తేనే సమస్యలు తలెత్తేది, కొన్ని నెలలుగా వెబ్ సైటు పనిచేయక పోవడం వల్ల ఈ మద్య కాలం లో పెట్టిన అప్లికేషన్ల కు ఇప్పుడు ఎంత గందరగోళం ఉంటుందోనని కార్మికులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెబ్‌సైట్ అప్డేట్ చేసి క్లేముల పరిష్కారం అగుటకు కృషి చేయాలి.

వెబ్ సైట్ సరీగా పని చేయక పోవడం వల్లనే : ఎ.వినిత, డిసిఎల్ వరంగల్

గత కొంత కాలం నాటి నుండి తెలంగాణ మొత్తం కార్మిక శాఖకు సంబంధించిన వెబ్ సైట్ సరిగా పనిచేయడం లేదు. వెబ్ సైట్ పనిచేయని కారణంగానే కార్మిక శాఖలోని దరఖాస్తులు అన్నియు పెండింగులో ఉండిపోయినాయి. ఇటీవలె వెబ్సైట్ మొత్తం అప్డేగా పనిచేస్తుంది. త్వరలోనే పెండింగులో ఉన్న దరఖాస్తులు అన్నియు పరిష్కరిస్తాం.

సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి

- గ్రామ కార్యదర్శులకు బెదిరింపు కాల్స్ ? పోలీసులకు ఫిర్యాదు ?
- అర్హులకు వర్తించని గ్యాస్ సబ్సిడీ



నవతెలంగాణ-వేలేరు

వేలేరు మండలంలోని 12 గ్రామాలలో ఈ నెల 21 నుండి 22 వరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించిన సంక్షేమ పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఆహార భద్రత కార్డు, ఇందిరమ్మ ఇండ్ల, మంజూరు కోసం ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ నాలుగు ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల ఎంపికకు గతంలో జరిగిన ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎంపిక కోసం రేషన్‌కార్డు కలిగి అర్హత ఉన్న ఉన్న వారిని సర్వే చేయడం జరిగిందని ప్రాథమికంగా వారి జాబితాను చదివి వినిపించడం జరిగింది. ఇంకా ఎవరైనా అర్హత కలిగిన వారు జాబితాలో పేరు లేకుంటే మళ్ళీ ఈ గ్రామ సభలో దరఖాస్తు చేసుకోవచ్చని గతంలో, ఇప్పటి దరఖాస్తులను అధికారులకు పంపించి మొదటి విడతగా లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని తెలియజేశారు.

కానీ గతంలో జరిగిన ప్రజా పాలనలో నాలుగు పథకాల అమలుకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన నిరుపేద వారి జాబితా గల్లంతై, వ్యవసాయ భూమి, ఇల్లు ఉన్న వారి జాబితా చదివిన జాబితాలో ఉండడం మూలాన పలు గ్రామాలలో ప్రజలు ఆందోళనకు గురై మళ్లీ దరఖాస్తు చేసుకున్నారు. మొదటి దశ దరఖాస్తు చేసుకున్న వారి జాబితా గల్లంతు కావడం పలు అనుమానాలకు దారితీస్తూ ప్రజలు ఆందోళనకు గురవుతున్న పరిస్థితి ఉంది. ఇలాంటి పరిణామంలో కొందరు నాలుగు పథకాల లబ్ధి కోసం తమ పేరు ఉండాలని ముఖ్యంగా ఇందిరమ్మఇండ్ల కోసం తమ పేరు ఉండాలని గ్రామ కార్యదర్శులకు బెదిరింపు కాల్స్ చేస్తున్నట్లు జోరుగా మండల వ్యాప్తంగా ప్రచారం జరుగుతుంది. గ్రామ కార్యదర్శులు కూడా బెదిరింపు కాల్స్ పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం? రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదట్లోనే మహిళలకు ఫ్రీబస్, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సబ్సిడీ అర్హులకు వర్తింపు చేయడానికి దరఖాస్తులు స్వీకరించారు.

కానీ మండల వ్యాప్తంగా పలువురు ప్రజలు విద్యుత్, గ్యాస్‌సబ్సిడీ అర్హత ఉన్న వారికి పూర్తిస్థాయిలో అమలు కావడం లేదు. విద్యుత్ సబ్సిడీ అమలు అయితే గ్యాస్ సబ్సిడీ అమలు కావట్లేదు. గ్యాస్‌సబ్సిడీ అమలు అయితే విద్యుత్ సబ్సిడీ అమలు కావట్లేదు. ఈ విషయాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో తెలియజేసిన మీ అర్హత సంబంధించిన వివరాలను పంపించామని అక్కడి వరకే మా పని అని ఎందుకు అమలు కావడం లేదో కారణాలు తెలియవని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారు. ఎవరిని అడగాలో తెలియక అర్హులు లబ్ధిపొందుతూ లేరు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు అదికారులు బాధ్యతాయుతంగా ప్రవర్తించి అమలు చేయాలి. నిర్లక్షం తగదు. దీనిపై పలుమార్లు ప్రతిరోజు ప్రజలు గ్యాస్ సబ్సిడీ, విద్యుత్ సబ్సిడీ కోసం మండల పరిషత్ అభివద్ధి అధికారి, కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న పట్టించుకునే నాధుడు లేకపోవడం శోచనీయం. ఇలాంటి నేపథ్యంలో ప్రజలు అసహనానికి గురి కావడం సహజం. అయినప్పటికీ ప్రజలు సంయమనాన్ని పాటించాలి.

ఏది ఏమైనా అధికారులకు బెదిరింపు కాల్స్ చేయడం సరి అయింది కాదు. అలాగే అధికారులు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరి అయింది కాదు. పారదర్శకంగా అర్హులకు సంక్షేమ పథకాల లబ్ధి చేకూరేలా బాధ్యతాయుతమైన పాత్ర పోషిస్తులేరు. అధికారులుగా బాధ్యతాయుతంగా ప్రవర్తించాల్సిన అవసరం అధికారులపై ఉంది. ఇలాంటి పరిణామాలు ఎదురుకాకుండా ప్రభుత్వం, అధికారులు పారదర్శకంగా సంక్షేమ పథకాలు నిరుపేదలైన అర్హులకు చెందించాల్సిన బాధ్యత ఉంది. ప్రజలు సమస్యలు ఉంటే రాతపూర్వకంగా అధికారులకు విన్నవించాలి. సమస్య పరిష్కారయుతంగా అర్హులకు సంక్షేమ పథకాలు ఆమలయ్యేలా ప్రభుత్వం, అధికారులు ప్రవర్తించాల్సిన అవసరం మండలంలో ఉంది.

విద్యార్థులు సామాజిక స్పృహ కలిగి ఉండాలి

కేయూ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సురేష్ లాల్

నవతెలంగాణ-కాశిబుగ్గ



విద్యార్థులు చదువుతోపాటు సామాజిక స్పృహ కలిగి ఉండాలని కాకతీయ యూనివర్సిటీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సురేష్ లాల్ అన్నారు. శనివారం దేశాయిపేట రోడ్డులోని ఓయాసిస్ పబ్లిక్ స్కూల్‌లో సోషల్ ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహించగా కేయూ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సురేష్‌లాల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మార్పులపై చర్చించడానికి సోషల్ ఫెయిర్ ప్రదర్శనలు మంచి వేదికలన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థలు, సంస్కృతులు, సమాజాల ఏకీకరణను సులభతరం చేశాయన్నారు. ప్రపంచీకరణ ఆర్థిక వృద్ధి, ఉద్యోగ కల్పన, మెరుగైన జీవన ప్రమాణాలు వంటి అనేక ప్రయోజనాలను తెచ్చినప్పటికీ ఆదాయ అసమానత, ఉద్యోగ స్థానభ్రంశం, సాంస్కృతిక, సజాతీయత వంటి సవాళ్లను కూడా సృష్టించిందన్నారు. అందువల్ల విద్యార్థులు, ప్రజలు సామాజిక విషయాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో ఓయాసిస్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ జన్ను పరంజ్యోతి ట్రస్మా, వడుప్సా జిల్లా ప్రధాన కార్యదర్శులు వెంకటేశ్వర్‌రావు, బుచ్చిబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఎఐఎస్ఎఫ్ జాతీయ సమావేశాల కరపత్రం ఆవిష్కరణ

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఫిబ్రవరి 9,10 తేదీలలో జరుగుతున్న అఖిల భారత విద్యార్థి సమైక్య (ఏఐఎస్ఎఫ్) జాతీయ సమితి సమావేశాల కరపత్రాన్ని శనివారం శివనగర్ లోని తమ్మెర భవన్‌లో ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ల్యాదల్ల శరత్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా విద్యార్థి సమస్యలు నూతన విద్యా విధానం విద్యార్థి హక్కులు వంటి అంశాలపై జాతీయ స్థాయిలో చర్చించేందుకు ఈసమావేశాలు ముఖ్యమైన వేదికగా నిలుస్తాయన్నారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ వరంగల్ జిల్లా నాయకులు హరీష్, సాగర్, శివ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భక్త మార్కండేయ జయంతి వేడుకలు

నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రంలోని పద్మశాలి కులస్తులు ఎంతో ఘనంగా భక్త మార్కండేయ జయంతి వేడుకలను శనివారం మండల కేంద్రంలోని పద్మశాలి సంఘం స్థలంలో నిర్వహించారు. భక్త మార్కండేయ చిత్రపటానికి సంఘం అధ్యక్షులు ఉడుత రమేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంలోని వ్యాధిగ్రస్తులకు పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో బొద్దుల దశరథం, వేముల రాజు, కొండ్లె అశోక్, ఉడుత స్వామి, కుమారస్వామి, రాజమౌళి, ప్రభాకర్, తదితర పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.

పారా అథ్లెటిక్స్‌లో దేవాకు బంగారు పతకాలు

జాతీయ స్థాయి పారా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌కు ఎంపిక

నవతెలంగాణ-నెక్కొండ



మండలంలోని బొల్లికొండ గ్రామానికి చెందిన నునావత్ దేవా రాష్ట్ర స్థాయి పారా అథ్లెటిక్స్ పోటీల్లో అత్యంత ప్రతిభ చాటి రెండు బంగారు పతకాలు, ఒక కాంస్య పతకం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. గత నెల జనవరి 28న హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో నిర్వహించిన తెలంగాణ ఏడో రాష్ట్రస్థాయి పారా అథ్లెటిక్స్‌లో నునావత్ దేవా జావలిన్ త్రో, డిస్కస్ త్రో పోటీల్లో అత్యంత ప్రతిభ చూపి రెండు బంగారు పతకాలు, లాంగ్ జంప్‌లో ఒక కాంస్య పతకం సాధించాడు. అలాగే ఈనెల 17 నుంచి 20 వరకు తమిళనాడు రాష్ట్రంలోని చెన్నైలో జరగబోయే 23వ నేషనల్ పారా అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ క్రీడా పోటీలకు దేవా ఎంపికయ్యాడు. ఈసందర్భంగా తెలంగాణ పారా అథ్లెటిక్స్ అధ్యక్షుడు శేఖర్ విస్లావత్, జనరల్ సెక్రటరీ ప్రశాంత్ మెరిట్ సర్టిఫికెట్, పతకాలు అందజేసి అభినందించారు.

ఆలయ పునర్నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని గోపనపల్లిలో గల శ్రీదూడల మల్లికార్జున స్వామి ఆలయ అభివృధి పునర్నిర్మాణంలో భాగంగా శ్రీ దూడల మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధి కమిటీకి ఆదివారం గోపనపల్లికి చెందిన కీర్తిశేషులు బిర్నెని రాఘవ రావు-సుధేష్ణ, అడ్డగట్ల జానమ్మల జ్ఞాపకార్థం వారి కొడుకు, కోడలు మధుసూదన్-జ్యోతి వారి కుమారుడు కోడలు వాసు-శ్రీవాణి, చిన్న కుమారుడు శ్రీకాంత్, కూతురు,అల్లుడు అనూష-సాయికృష్ణ తదితరులు కలిసి ఆలయ పునర్నిర్మాణానికి రూ.50,116లు విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ సూర అశోక్, ఆలయ కమిటీ చైర్మన్ బెల్లం రాధికరాజు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు నాయకుల పరామర్శ..

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని గోరుగుట్ట తండాకు చెందిన బానోతు సుబ్బ, దసరినాయక్‌లు ప్రమాదవశాత్తూ రోడ్డు ప్రమాదంలో గాయపడి హన్మకొండ లోని రోహిణి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఈక్రమంలో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ శనివారం హాస్పిటల్‌కి వెళ్లి పరామర్శించి అనంతరం వారి ఆరోగ్య పరిస్థితి డాక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను ఆయన కోరారు.ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మహ్మద్ అలీ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బానోతు భాస్కర్ నాయక్, యూత్ కాంగ్రెస్ నాయకులు కొమ్ము రమేష్, గుగులోత్ తండ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బద్రి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి టీఎఎస్ నాయకుల పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి



మండలం లోని గోపనపెల్లి గ్రామానికి చెందిన తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య చిన్నాయన జన్ను దూడయ్య ఇటీవల మరణించగా ఆయన కుటుంబ సభ్యులను టీఎఎస్ నాయకులు శనివారం పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం వరంగల్ జిల్లా కన్వీనర్ తాటికాయల వివేక్‌నంద, జిల్లా కో-కన్వీనర్ జంగిలి భాస్కర్, వర్ధన్నపేట మండల అధ్యక్షులు మంద అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

నవతెలంగాణ-పర్వతగిరి

గిరిజనుల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు ఈనెల 15 న ఘనంగా నిర్వహించాలని మాజీ సర్పంచ్ ఇస్లావత్ రమేష్‌నాయక్ పిలుపునిచ్చారు. గ్రామంలో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. గిరిజనులందరికీ పెద్ద పండగ శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ వేడుకలను ప్రతి గిరిజన ప్రాంతాలలో ఘనంగా జరుపుకోవాలన్నారు.

అపరిశుభ్రతపై యూత్ సభ్యుల వినతిపత్రం

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట మున్సిపాలిటీలో పలు కాలనీలలో అపరిశుభ్రతతో ఉన్నాయని సమస్యలు పరిష్కరించాలని వర్ధన్నపేట పట్టణ పరిధిలోని జై హనుమాన్ బాలాంజనేయ స్వామి దేవస్థానం పరిసర ప్రాంతాల్లో అపరిశుభ్రంగా ఉన్న చెట్లు, చెత్తను శుభ్రం చేయాలని కోరుతూ హనుమాన్ సేవా సమితి ఆధ్వర్యంలో వర్ధన్నపేట మున్సిపాలిటీ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈకార్యక్రమంలో హనుమాన్ సేవ సమితి సభ్యులు ఆరెల్లి నాగార్జున్, రామగిరి క్రాంతి, పూజారి రాజు, దాసరి రాజు, వాశికర్ల శేఖర్, వడ్లకొండ మణిదీప్, రామగిరి విష్ణు, తదితరులు పాల్గొన్నారు.



హామీల అమలుకై హైదరాబాద్‌కు తరలిరండి

నవతెలంగాణ-గార్ల:



తెలంగాణ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని మద్దివంచ మాజీ సర్పంచ్ కుసిని బాబురావు డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఈనెల 20వ తేదీన న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను మద్దివంచ గ్రామంలో శనివారం ఆ పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడానికి 28న జరిగే బహిరంగ సభలో పార్టీ శ్రేణులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు గౌని భద్రయ్య, గౌని మల్లేశం, ఎం.రంగారావు,శ్రీను, శ్రీరాములు, కృష్ణ, వెంకన్న తదితరులు ఉన్నారు.

ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలి



- ఫిబ్రవరి 7న మాదిగలు భారీగా తరలిరావాలి
- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేదాసి మోహన్
- కాశిబుగ్గ నుండి పోచమ్మ మైదాన్ వరకు డప్పు ప్రదర్శన, ర్యాలీ

నవతెలంగాణ-కాశిబుగ్గ

సుప్రీంకోర్టు తీర్పును గౌరవించి రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కేదాసీ మోహన్ డిమాండ్ చేశారు. ఈనెల 7న హైదరాబాద్‌లో తలపెట్టిన లక్ష డప్పులు - వేయి గొంతులు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ శనివారం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య ఆదేశాల మేరకు కాశిబుగ్గ నుండి పోచమ్మ మైదాన్ వరకు ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డప్పు ప్రదర్శనలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కేదాసి మోహన్ మాట్లాడుతూ ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో జరిగే లక్ష డప్పులు - వేల గొంతులు కార్యక్రమంలో మాదిగల బాధను ప్రపంచానికి తెలియజేసే విధంగా ప్రతి గ్రామం నుండి మాదిగలు ప్రతి ఒక్కరూ ఒక డప్పుతో హాజరు కావాలని కోరారు. ముప్పయి సంవత్సరాలుగా తాము చేస్తున్న పోరాటం సుప్రీంకోర్టు ద్వారా సాకారం కాబోతున్న వేళ మాదిగలంతా కలిసికట్టుగా పార్టీలకు, సంఘాలకు అతీతంగా తమ బలాన్ని నిరూపించుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొలుమారి బాలస్వామి, రాష్ట్ర కార్యదర్శి ఆరెపల్లి బాబు, వరంగల్ జిల్లా అధ్యక్షుడు నమిండ్ల, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్ముల భిక్షపతి, యువసేన జిల్లా అధ్యక్షుడు కేదాసి ప్రేమ్‌సాగర్, జిల్లా కార్యదర్శి ఇల్లందుల సురేష్, గీసుగొండ మండల అధ్యక్షుడు బరిగెల యాకూబ్, విలీన గ్రామాల అధ్యక్షుడు ల్యాదల్ల ఆనందం, ఆత్మకూర్ మండల అధ్యక్షుడు మదాసి రతీష్, మహిళా సమాఖ్య జిల్లా నాయకురాళ్లు బరిగెల రజిని, విజయ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల అభ్యున్నతికి ఉపాధ్యాయులు కృషి చేయాలి

విద్యాశాఖ అధికారి మామిడి జ్ఞానేశ్వర్

నవతెలంగాణ-నల్లబెల్లి

విద్యార్థుల అభ్యున్నతికి ఉపాధ్యాయులు ఎంతగానో కృషి చేయాలని, విద్యార్థులు ఇష్టంతో చదివి మంచి ఫలితాలు సాధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి మామిడి జ్ఞానేశ్వర్ అన్నారు. మండలంలోని నారక్కపేట, నందిగామ, శనిగరం, రుద్రగూడెం గ్రామాలను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థుల అభ్యున్నతికి ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులతో మాట్లాడుతూ ఇష్టంతో కష్టపడి చదివి ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో మంచి ఫలితాలను తీసుకురావాలని విద్యార్థులను కోరారు. ఈతనిఖీలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, అధికారులు పాల్గొన్నారు.

పేయింటర్స్ కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలి: ఎఐటీయూసీ

నవతెలంగాణ-నెక్కొండ

పెయింటర్స్ యూనియన్ కార్మికులు తమ రక్తాన్ని చెమటగా మార్చి నగరాలలోని మేడలు, మిద్దెలను సుందరంగా తీర్చిదిద్ది తమ జీవితాన్ని దారపోస్తూ దుర్భర జీవితం గడుపుతున్నారని తక్షణమే పేయింటర్ కార్మికులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎటువంటి షరతులు లేకుండా అందించాలని ఎఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు కోరారు. నెక్కొండలో పేయింటర్స్ యూనియన్ మండల అధ్యక్షులు ఈదునూరి అనిల్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి చెన్నకేశవులు హాజరై మాట్లాడుతూ ఎన్నో కార్మిక చట్టాలు ఉన్నప్పటికీ కిందిస్థాయి కార్మికులకు చట్టాలు అందకుండా పోతున్నాయని, కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు కోడ్‌ల విధానాన్ని తీసుకొచ్చి కార్మిక చట్టాలనే ఎత్తి వేసేందుకు చూస్తుందని, తక్షణమే కార్మిక చట్టాలను ఎత్తివేసే ఆలోచన విరమించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో నెక్కొండ మండల పేయింటర్స్ యూనియన్ కార్యదర్శి మైదం రాజు, కోశాధికారి ఒడ్డురి సంపత్, నాయకులు సింగం ప్రశాంత్, తాటికాయల యాకయ్య, కందిక శ్రీనివాస్, మాంకాల మధు, మాతాంగి కళ్యాణ్, సింగం కరుణాకర్, పోలబోయిన రమేష్, రవి, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

నేటి బీసీ సదస్సును విజయవంతం చేయాలి

గోడపత్రిక విడుదల

నవతెలంగాణ-వర్ధన్నపేట

నేడు(ఆదివారం) హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల లో జరుగు బీసీను సదస్సు విజయవంతం చేయాలని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు చొప్పరి సోమయ్య కోరారు. వర్ధన్నపేట మండలం ఇల్లందలో శనివారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో గోడ పత్రిక విడుదల చేశారు. బీసీల జనాభా ప్రకారం మాకు రావలసిన వాటా 55 శాతం కేటాయించాలని రాబోయే సర్పంచ్ ఎన్నికలలో 42శాతం రిజర్వేషన్ కల్పించాలని చెప్పరి సోమయ్య డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సంగినేని భీమరాజ్, ఉప్పరపల్లి సొసైటీ అధ్యక్షులు చిలకలపల్లి అనిల్, చెన్నారం సొసైటీ గొర్రె భాస్కర్, ఇల్లంద సొసైటీ అధ్యక్షులు సుంకర స్వామి, మాజీ ఎంపీటీసీ సోడం నాగయ్య ఇల్లంద ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా.. మార్కండేయ జయంతి వేడుకలు

పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

నవతెలంగాణ-కాశిబుగ్గ


అఖిల భారత పద్మశాలి సంఘం, కాశిబుగ్గ మిత్రమండలి ఆధ్వర్యంలో శనివారం కాశిబుగ్గ చౌరస్తాలో భక్త మార్కండేయ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సుమారు 300మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో పద్మశాలి సంఘం, కాశిబుగ్గ మిత్ర మండలి ప్రతినిధులు గుండు ప్రభాకర్, ఆడెపు రవీందర్, సాంబారి సమ్మరావు, గుండేటి నరేంద్ర కుమార్, వడ్నాల నరేందర్, బయ్య స్వామి, గుల్లపల్లి రాజ్ కుమార్, గుండేటి కృష్ణమూర్తి, గోరంటాల మనోహర్, ముల్క సురేష్, వేముల నాగరాజు, వంగరి రాంప్రసాద్, క్యాతం రంజిత్, విద్యాసాగర్, సదానందం, మల్లేశం, రవి, శివకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌బీనగర్‌లో..

భక్త మార్కండేయ జయంతి వేడుకలను శనివారం ఎల్‌బీనగర్‌లో సేవా సంఘం ట్రస్ట్ భవనంలో అధ్యక్షుడు సుంకనపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పద్మశాలీలందరూ ఐకమత్యంగా ఉండాలని, నేడు (ఆదివారం) జరగబోయే బీసీ రాజకీయ జయభేరికి అందరూ తరలిరావాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు గోషికొండ సుధాకర్, గోరంటాల రాజు, ఆకేన వెంకటేశ్వర్లు, బైరి మురళీకృష్ణ, స్వర్గం దశరథం, కోమాకుల నాగరాజు, బింగి మహేష్, గాదే ప్రభాకర్, చిలుకూరి మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు

నవతెలంగాణ-వరంగల్



నగరంలోని 12వ డివిజన్ మార్కండేయ కాలనీలో శనివారం భక్త మార్కండేయ మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో 22వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమార స్వామి, వరంగల్ బిలియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు గుండు శ్రీనివాస్, 12వ డివిజన్ బీజేపీ నాయకులు కొంతం సంగీత్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిప్ప వెంకటేశ్వర్లు, కాశేటి వేణు, మున్నూరు కాపు సంఘం డివిజన్ అధ్యక్షులు కాశేట్టి వేణు, బూర వేణు, గాయత్రి పరపతి అధ్యక్షులు బూర రమేష్, చిలుక శ్రీధర్, దుబాసి అశోక్ ముంద్రాతి అనిల్, కొంగ రవి, బండి శ్రీనివాస్, రాచర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సామాన్యులకు అందని ద్రాక్షగా కేంద్ర బడ్జెట్..

కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం చైర్మన్ దండు రమేష్

నవతెలంగాణ-మలహర్‌రావు



ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ దేశ ప్రజలకు అంకెల గారడితో మాయ చేసి చూపించారని, ఆశల పల్లకిలో ఊరేగించి ఉసూరు మనిపించారని జిల్లా చైర్మన్ దండు రమేష్ విమర్శించారు. శనివారం ఆయన మాట్లాడుతూ బడ్జెట్ పెంచి చూపిస్తు న్నప్పటికి రూ.లక్ష కోట్లు వడ్డీ చెల్లింపులకు చూపడం దిగజారిన దేశ ఆర్థిక పరిస్థితికి నిదర్శనంగా కనిపిస్తుందన్నారు. పేదరికం నుండి 25 కోట్ల మందిని బయటకు తీసుకువస్తే మన దేశం ఆకలి సూచికలో ప్రపంచంలో 102వ స్థానం నుండి 107వ స్థానానికి ఎలా దిగజారిందో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పాలన్నారు. ఈబడ్జెట్ లో తెలంగాణకు ఒరిగింది ఏమి లేదని విమర్శించారు, ఈబడ్జెట్ దేశ ప్రజలను నిరాశ పరిచిందని, బిజెపి పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదంతో పాటు, దేశం దివాళా తీస్తుందని వ్యాఖ్యానించారు.

పీడీఎస్‌యూ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-మహబూబాబాద్

పీడీఎస్‌యూ మహబూబాబాద్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.సాంబ ప్రకటించారు. మహబూబాబాద్ పట్టణంలోని టీపీటీఎఫ్ జిల్లా కార్యాలయం (కామ్రెడ్ దుస్సా చేరాలు నగర్) నందు జరిగిన ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) మహబూబాబాద్ జిల్లా జనరల్ కౌన్సిల్‌లో జిల్లా నూతన కార్యవర్గాన్ని 11 మందితో ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.సాంబ ప్రకటించారు. జిల్లా నూతన కార్యవర్గం అధ్యక్షుడిగా నవీన్, ఉపాధ్యక్షుడిగా ప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా బానోతు దేవేందర్, సహాయ కార్యదర్శిగా వినోద్, కోశాధికారి ఎ.నూతన్, సభ్యులు హనుమంతుసాగర్, రాంబాబు, సౌజన్య, సందీప్‌లు ఎన్నికయ్యారు. కో-ఆప్షన్ అదేవిధంగా ఈకౌన్సిల్‌లో జిల్లా విద్యారంగ సమస్యలపై భవిష్యత్ కార్యక్రమాలను, పలువిధాల తీర్మానాలను ప్రవేశపెట్టి ఆమోదించుకోవడం జరిగిందని జిల్లా నూతన అధ్యక్ష, కార్యదర్శులు నవీన్, దేవేందర్‌లు తెలిపారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

నవతెలంగాణ-తొర్రూరు



మహబూబాబాద్ జిల్లా గోపా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ గౌడ్ సేవలు అభినందనీయమని జిల్లా పరిషత్ సెకండరీ ఉన్నత పాఠశాల తొర్రూర్ ప్రధానోపాధ్యాయులు జల్లా లక్ష్మీనారాయణ అన్నారు. శ్రీనివాస్ గౌడ్ గోల్డెన్ జూబ్లీ పుట్టినరోజు సందర్భంగా తొర్రూరు ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివే విద్యార్థిని, విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని శనివారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాలను ఎంచుకొని ముందుకు సాగాలని, భవిష్యత్తులో ఉన్నత శిఖరాల కు ఎదగాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో గోపా డివిజన్ అధ్యక్షులు తాళ్లపల్లి రమేష్ గౌడ్, మండల అధ్యక్షుడు యాకయ్యగౌడ్, జీఎస్‌పీఎస్ అధ్యక్షులు ధీకొండ శ్రీనివాస్ గౌడ్, కౌండిన్య సంఘ ప్రధాన కార్యదర్శి కుంభం మహేష్ గౌడ్, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అసోసియేషన్ అధ్యక్షులు చీకటి అశోక్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గుర్రం వెంకన్న గౌడ్, కోశాధికారి రావుల శోభన్‌బాబు గౌడ్, కంఠమహేశ్వర సంఘ గౌరవ అధ్యక్షులు రావుల యాదగిరిగౌడ్, ఉపాధ్యాయులు శనిగరం వీరస్వామి, పి.వెంకటేశ్వర్లు, యాదవరెడ్డి, ఎ.జ్యోతి, కె.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్‌పై తప్పుడు ఆరోపణలు మానుకోవాలి

దళిత ప్రజా సంఘాల డిమాండ్

నవతెలంగాణ-మరిపెడ

జాతీయ గ్రామీణ ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న దళిత ఫీల్డ్ అసిస్టెంట్ పై తప్పుడు ఆరోపణలు మానుకోవాలని అంబేద్కర్ యువజన సంఘం, ఎమ్మార్పీఎస్ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం మరిపెడ మండల కేంద్రంలోని జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎల్లంపేట గ్రామంలో లక్షల రూపాయలు అవినీతి జరిగినట్లు ఫీల్డ్ అసిస్టెంట్‌పై కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు వ్యక్తులు డీఆర్‌డీఎ పీడీకి ఫిర్యాదు చేయడం సరైంది కాదన్నారు. గ్రామానికి వచ్చిన సోషల్ ఆడిట్ సిబ్బంది చెప్పిన వివరాలను మండల సోషల్ ఆడిట్ అధికారులు పరిశీలించినట్లు తెలిపారు. కేవలం రూ.12 వేలు దుర్వినియోగం జరుగగా వాటిని రికవరికి ఆదేశించినట్లు తెలిపారు. రాజకీయ దురుద్దేశంతో ఫీల్డ్ అసిస్టెంట్ పై కక్షపూరితమైన ఆరోపణలు చేయడం సరైంది కాదన్నారు. అలాంటి తప్పుడు ఆరోపణలను మానుకోవాలని హితవు పలికారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు పరిశీలించి తప్పుడు ఫిర్యాదులు చేస్తున్న వారిపై ఆలోచించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం, ఎమ్మార్పీఎస్ సంఘాల నాయకులు ఐనాల కృష్ణ, వంగూరి బాబు, ఆలేటి బాబు, అయినాల మధు, ఐనాల రాజేష్, ఐనాల మహేష్, అయినాల బాబు, బ్రహ్మం, రాజేష్, నవీన్, నరేష్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్

కాటమయ్య బోనమెత్తిన సమ్మన్న..

శ్రీకంఠ మహేశ్వరుడి విగ్రహ ప్రతిష్టపానలో పాల్గొన్న చిలువేరు సమ్మయ్య గౌడ్.

సమ్మయ్యగౌడ్ ను సన్మానించి కృతజ్ఞతలు తెలిపిన గౌడ కులస్తులు

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:



కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామానికి చెందిన గౌడ కులస్తుల ఆరాధ్య దైవం కాటమయ్య (కంఠ మహేశ్వరుడి) గుడి నిర్మాణానికి గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ రూ.50,116 భారీ విరాళం ఇటీవల అందజేశారు. గౌడ కులస్తులు విగ్రహ ప్రతిష్టాపనకు ఆహ్వానం పలికారు. శుక్రవారం శ్రీ సురమాంబ కంఠ మహేశ్వరుడి విగ్రహ ప్రతిష్టాపనలో ప్రత్యేక పూజల్లో పాల్గొని జలాభిషేకం చేశారు. అనంతరం ఇంటికన్నె గౌడ కులస్తులతో పాటు గ్రామ ప్రజలంతా అష్టఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో సంపన్నులుగా ఉండాలని ఆకంఠ మహేశ్వరుడిని కోరుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విరాళాధాత చిలువేరు సమ్మయ్యగౌడ్‌ను శాలువాతో సత్కరించి సన్మానించారు. భారీ విరాళం అందజేసినందుకుగాను గౌడ కులస్తుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఆకంఠమహేశ్వరుడి ఆశీర్వాదం వారికి వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా ఉంటాయన్నారు. ఈకార్యక్రమంలో సామల నర్సయ్య, ఎర్రంశెట్టి అశోక్, చాగంటి శ్రీను, కొండేటి కళాధర్, పబ్బతి ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త పోచారం కాదు.. కొ(తి)త్త పోచారం..!

నవతెలంగాణ-గార్ల:



మండలం లోని గోపాలపురం సమీపంలో శనివారం ఓ ఆసక్తి కర సన్నివేశం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే గార్ల నుండి మండలంలోని కొత్త పోచారం గ్రామానికి వెళ్లడానికి 7 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. మార్గ మధ్యలో సరిగ్గా గోపాలపురం గ్రామ శివారులో 5 కిలోమీటర్ల దూరం తెలిపే మైలు రాయిపై ఓ కోతి కూర్చుని ఉండగా కోతి తోక 'కొత్త' పోచారం అనే పేరులో 'త్త' అనే పదాన్ని కోతి తోక కప్పి వేయడంతో కొత్త పోచారం పేరు కాస్తా కోతి పోచారం అయిందని అటుగా వెళ్ళే వాహనదారులు, పాఠశాలకు వెళ్ళి వస్తున్న విద్యార్థులు, స్థానికులు కాసేపు సరదాగా నవ్వుకొని పలాయనం చిత్తగించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస పీ డర్ మీద లైన్ మధ్య స్తంభాలు వేయడము జరుగుతుందని, కావున విద్యుత్‌సరఫరా ఉండదని, 11కేవీ లైన్‌లో చెట్లు కూడా కొట్టడం జరుగుతుందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. కొండపల్లి, గోపాల్ నగర్, ముదుకోట్లు, కృష్ణ కాలనీ, బ్యాంక్ కాలనీ, ఇందిరా కాలనీ, ఫాతిమా స్కూల్, ఎన్‌జీవోస్ కాలనీ, సైనిక కాలనీ, లెనిన్ నగర్, వడ్డెర కాలనీలలో ఈఏరియా అంతటా ఉదయం 8 గంటల నుండి ఉదయం 11గంటల వరకు కరెంటు ఉండదని, కావున ప్రజలు సహకరించాలని కోరారు.

హైకోర్టు జడ్జిని కలిసిన కలెక్టర్, ఎస్పీ

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా పర్యటనకు వచ్చిన హైకోర్టు జడ్జి సూరిపల్లి నందనిని జిల్లా కేంద్రం డోర్నకల్ రోడ్డు లోని ఆర్‌సీ కన్వెన్షన్‌లో మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్‌కేకన్‌లు మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలను అందజేశారు.

విద్యార్థినిలకు అవగాహన

నవతెలంగాణ-గూడూరు

వాయిస్ ఫర్ గర్ల్స్ అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో 7, 8 విద్యనభ్యసిస్తున్న విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. మారుమూల ప్రాంతాల్లోని గిరిజన విద్యార్థులు విద్యపై ఆసక్తి పెంచుకోవడానికి పలు రకాల కార్యక్రమాలను వివరిస్తూ అవగాహన కల్పించారు. విద్యకు, ఆరోగ్యానికి, మానసిక శారీరక ధృఢత్వానికి సంబంధించిన అంశాలలో అమ్మాయిలు ఏ విధంగా అభివృద్ధి చెందాలో వివరించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ కె.లలితకుమారి, ఉపాధ్యాయులు అమత, ప్రసాద్, వీరయ్య , మూయబోయిన వెంకన్న, వాయిస్ ఫర్ గర్ల్స్ స్వచ్ఛంద సంస్థ రిపోర్టింగ్ ఆఫీసర్ అనుష, పద్మావతి, కో-ఆర్డినేటర్ సింధు, సమీరా, క్యాంప్ కౌన్సిలర్‌లు సహస్ర, నాగదుర్గ, శ్రీజ, రిషితలు పాల్గొన్నారు.

జీపీ ఉద్యోగికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని వెంగంపేట గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్న మూడు నవీన్ కూతురు హన్సిక అనారోగ్యంతో గత రెండు రోజుల క్రితం మృతి చెందింది. వెంగంపేట గ్రామానికి చెందిన పలువురు గ్రామ పెద్దలు, మాజీ ప్రజాప్రతినిధులు యువకులు, బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఎల్లప్పుడూ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చి తక్షణ సాయంగా రూ.15000 ఆర్థిక సాయం అందజేశారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు కుందూరు శోభన్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు కుందూరు అమరేందర్‌రెడ్డి, గ్రామ తాజా మాజీ సర్పంచ్ కట్ల భవాని, విష్ణు, మాజీ ఉపసర్పంచ్ బొమ్మగాని దుర్గయ్య, గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మరిపెడ

భవన నిర్మాణ కార్మిక సంఘం-2025 క్యాలెండర్‌ను శనివారం మరిపెడ మండల కేంద్రంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో సంఘానికి సంబంధించిన నాయకులు ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఐక్యంగా ఉండి కార్మికుల హక్కులను సాధించుకోవాలన్నారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి సంఘం నిరంతరం కృషి చేస్తుండన్నారు. కార్మికుల సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈకార్యక్రమంలో ఆ సంఘం మండల ఉపాధ్యక్షులు బానోతు మల్సూర్, గౌరవ అధ్యక్షులు ఎర్రమల కొండయ్య, గౌరవ సలహాదారుడు అలువాల ఉపేందర్, సెంట్రింగ్ గౌరవ సలహాదారుడు బోగోజు రత్నాచారి, అలువాల మల్లేష్, ఉపాధ్యక్షుడు మార్బుల్ రమేష్, ప్రధాన కార్యదర్శి దేవరశెట్టి కృష్ణమూర్తి, మట్టి మురళి, గంజి శ్రీను, నరేష్, ఉపేందర్, రామగిరి వెంకటేశ్వర్లు, పెయింట్ చంటి, శత్రు, సైదులు, భాష, జగన్ తదితరులు పాల్గొన్నారు.